## అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి




- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- 37 గిరిజన గ్రామాలను ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ కింద ఎంపిక

16లో




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 9, సెప్టెంబర్ 2025 16 పేజీలు





# మల్టీపుల్ కాంప్లెక్స్‌కు భారీ స్కెచ్..

2లో

*నగరం నడి బొడ్డున రోడ్డు ఆక్రమణ...*

*డబ్బులతో అధికారులను కోనేయచ్చు అనే ధీమా...*

*ఇటీవలనే అనుమతుల కోసం దరఖాస్తూ...*

*పర్మిషన్ ఇవ్వ వద్దని కాలనీ వాసులు..*

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త**

హన్మకొండ నగరం నడి బొడ్డున మల్టీపుల్ కాంప్లెక్స్ కోసం ఇటీవల గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీకి అనుమతుల కోసం దరఖాస్తూ చేసుకో వడం జరిగింది.విషయం తెలుసుకున్న హన్మకొండ కోర్ట్ కాంప్లెక్స్ లో నివాసం ఉంటున్న తరుణ్ పర్మిషన్ ఇవ్వొద్దని మరో దరఖాస్తు చేసుకు న్నారు. దరఖాస్తూ నంబర్. 52310. డబ్బులతో అధికారులను కోనవచ్చు అనే దీమతో అయన భావించాడు. నిన్నటి వార్త సంచికలో కమీషనర్ గారు జర దేఖో అనే ఆర్టికల్ ప్రచురితం అయ్యింది. అట్టి అక్రమ కట్టడా నికి వార్త ముందు గానే పసి గట్టి సంబంధిత అధికారులకు సమాచారాన్ని చేరావేయడం జరిగింది.కోట్ల విలువ చేసే ఈ కట్టడం వెనుక నగరం లోని ఒక ప్రముఖ బట్టల వ్యాపారి ఉన్నట్టు తెలుస్తుంది.



6లో

## వారం రోజుల్లో మేడారం వస్తా..సీఎం రేవంత్

మేడారం ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష

మేడారం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు వివరించిన అధికారులు

## తల్లడిల్లుతున్న అన్నదాత

*అందని ద్రాక్షగా సన్నోడ్ల బోనస్*

*దొరకడం కష్టమైన యూరియా, రైతులకందని సబ్సిడీ*

*కొనుగోల్లు చేసి నెలలు గడుస్తున్నా, బోనస్ ఉసేత్తని ప్రభుత్వం*

*సన్నోడ్ల పంటపై డీలా పడుతున్న రైతున్నలు*

*బోనస్ ఇవ్వవకపోతే,సన్నోడ్ల పంట తగ్గిస్తామంటున్న రైతులు*



2లో

నెల్లికుదురు, ప్రభాతవార్త : రాష్ట్రంలో బిపిఎల్ కుటుంబాలకు కడుపునిండ పట్టెడన్నం పెట్టడానికి సబ్బండ వర్గాల ప్రజలను ఆకర్షించుకొవడానికి, కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రవేశపెట్టిన పథకం సన్నబియ్యం పథకం, ఈ పథకంను స్వాగతించిన రేషన్ వినియోగదారులు (బిపిఎల్ కుటుంబాలు) మొగ్గుచూపడంతో కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారేంటీల్లో ఈ పథకం కీలకంగా పనిచేసిందనేది సత్యం. ఇక్కడి వరకు ఇలా ఉంటే రేషన్ వినియోగదారుకు సన్నబియ్యం సరఫరా చేయాలంటే తెలంగాణ రాష్ట్రంలో సన్నవడ్లను




2లో

## గంజాయి స్వాధీనం

రూ.107,18,500 ల విలువ చేసే 214.370 కిలోల గంజాయి స్వాధీనం

నిందితుడిని అరెస్టు చేసి

## భారమవుతున్న ఇందిరమ్మ !

*లబ్ధిదారులను వెంటాడుతున్న ఆర్థిక కష్టాలు*

*ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.12 లక్షల ఖర్చు*

*ప్రభుత్వం ఆర్థిక సాయం రూ.5 లక్షలు*

*పాత ఇళ్లను కూల్చివేసుకొని కొత్తవాటి నిర్మాణం*

2లో

పరకాల ప్రభాత వార్త : లబ్ధిదారులు అప్పటికే ఉంటున్న పాత ఇళ్లను కూల్చివేసుకొని కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. ప్రస్తుతం అలాంటి వారంతా దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.



# భారమవుతున్న ఇందిరమ్మ !

## లబ్ధిదారులను వెంటాడుతున్న ఆర్థిక కష్టాలు
## ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.12 లక్షల ఖర్చు
## ప్రభుత్వం ఆర్థిక సాయం రూ.5 లక్షలు
## పాత ఇళ్లను కూల్చివేసుకొని కొత్తవాటి నిర్మాణం

**పరకాల ప్రభాత వార్త :** లబ్ధిదారులు అప్పటికే ఉంటున్న పాత ఇళ్లను కూల్చివేసుకొని కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు. ప్రస్తుతం అలాంటి వారంతా దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న ఆర్థికసాయం కంటే చాలా అధికంగా లబ్ధిదారులు ఖర్చు చేయాల్సి వస్తోంది. చాలా గ్రామాలలో గోడ మేస్త్రీలు, సెంట్రింగ్ మేస్త్రీలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఇచ్చేందుకు రూ.12 లక్షలు చెల్లించాలని లబ్ధిదారులతో ఒప్పందాలు చేసుకుంటున్నారు. పరకాల నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అట్టహాసంగా పంపిణీ చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. గత జూన్ మాసం నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం ప్రారంభమైంది. పథకం కింద ఎంపికైన లబ్ధిదారులతో వేగంగా పనులను ప్రారంభించే కార్యక్రమాన్ని అటు గృహ నిర్మాణ శాఖ.. ఇటు ఇందిరమ్మ కమిటీలు చేపట్టాయి. దీంతో చాలా మంది లబ్ధిదారులు అప్పటికే ఉన్న పాత ఇళ్లను కూల్చివేసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ముగ్గులు వేయడం ప్రారంభించారు. ఇలా గ్రామాల్లో చాలా మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి పనులను ప్రాంరభించారు. అయితే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన లబ్ధిదారులలో ప్రస్తుతం వేగం తగ్గినట్లు కనిపిస్తోంది.

### పునాది దశలో ఇళ్లు..

గృహ నిర్మాణ శాఖ అధికారుల సమాచారం ప్రకారం ఇప్పటి వరకు నియోజకవర్గం లో ఒక్క ఇందిరమ్మ ఇళ్లు కూడా పూర్తి కాలేదు.నియోజకవర్గ వ్యాప్తంగా 50 ఇళ్లు స్లాబ్ వరకు పూర్తి చేశారు. వీరంతా స్లాబ్ వేసుకోవాల్సి ఉంది. ఇక వెయ్యి ఇళ్ల వరకు పునాది దశలో ఉన్నాయి. మరో కొంత మంది లబ్ధిదారులు పునాదులను పూర్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పునాదులను పూర్తి



చేసుకున్న లబ్ధిదారులంతా బిల్లుల కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వం ఒక్కో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేస్తోంది. ఈ సహాయాన్ని నాలుగు దశలలో చెల్లించాలని నిర్ణయించారు. పునాది పూర్తి చేసుకుంటే రూ.1 లక్ష గోడల నిర్మాణం పూర్తి చేసుకున్న తరువాత రూ.1.50 లక్షలు, ఇంటికి స్లాబ్ వేసుకుంటే రూ.1.50 లక్షలు చెల్లిస్తారు...

### ఇంటి నిర్మాణం మొత్తం పూర్తి అయ్యాక మిగిలిన రూ.1 లక్షల చెల్లిస్తారు.. మేస్త్రీలతో ఒప్పందాలు....

గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గోడ మేస్త్రీలు, సెంట్రింగ్ మేస్త్రీలు నిర్మించి ఇచ్చేందుకు లబ్ధిదారులతో ఒప్పందాలు చేసుకుంటున్నారు. మొత్తం ఇంటిని నిర్మించి ఇచ్చేందుకు కనిష్టంగా రూ.12 లక్షల.. గరిష్టంగా రూ.15 లక్షలు అడుగుతున్నారు. ఇప్పటికే చాలా మంది లబ్ధిదారులు మేస్త్రీలతో ఒప్పందాలు చేసుకున్నారు. బిల్లుల మంజూరుతో సంబంధం లేకుండా ఈ ఒప్పందాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం వస్తుండగా లబ్ధిదారులు మాత్రం రూ.12 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడిపై రూ.7 లక్షల వరకు అదనపు భారం పడుతోంది. ఆర్థిక భారంతో చాలా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదు. ప్రారంభంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఒత్తిడి తీసుక వచ్చిన గృహనిర్మాణ శాఖ అధికారులు ప్రస్తుతం లబ్ధిదారుల ఆర్థిక కష్టాలను చూసి నిర్మాణం విషయంలో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాత ఇళ్లను కూల్చి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వచ్చారు.ప్రస్తుతం అలాంటి వారంతా తీవ్ర ఒత్తిడిలో ఉండిపోతున్నారు. ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు పొదుపు సంఘాలలో రుణాలు తీసుకోవడం.. లేదంటే బయట నుంచి అప్పులు చేయడం చేస్తున్నారు.




# మల్టీపుల్ కాంప్లెక్స్‌కు భారీ స్కెచ్..

## నగరం నడి బొడ్డున రోడ్డు ఆక్రమణ...
## డబ్బులతో అధికారులను కోనేయచ్చు అనే ధీమా...
## ఇటీవలనే అనుమతుల కోసం దరఖాస్తూ...
## పర్మిషన్ ఇవ్వ వద్దని కాలనీ వాసులు..

**హన్మకొండ బ్యూరో.సెప్టెంబర్ 8.ప్రభాత వార్త.**

హన్మకొండ నగరం నడి బొడ్డున మల్టీపుల్ కాంప్లెక్స్ కోసం ఇటీవల గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీకి అనుమతుల కోసం దరఖాస్తూ చేసుకోవడం జరిగింది.విషయం తెలుసుకున్న హన్మకొండ కోర్ట్ కాంప్లెక్స్ లో నివాసం ఉంటున్న తరుణ్ పర్మిషన్ ఇవ్వొద్దని మరో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తూ నంబర్. 52310.డబ్బులతో అధికారులను కోన వచ్చు అనే దీమతో అయన భావించాడు.నిన్నటి వార్త సంచికలో కమీషనర్ గారు జర దేఖో అనే ఆర్టికల్ ప్రచురితం అయ్యింది.అట్టి అక్రమ కట్టడానికి వార్త ముందు గానే పసి గట్టి సంబంధిత అధికారులకు సమాచారాన్ని చేరావేయడం జరిగింది.కోట్ల విలువ చేసే ఈ కట్టడం వెనుక నగరం లోని ఒక ప్రముఖ బట్టల వ్యాపారి ఉన్నట్టు తెలుస్తుంది.ఆ బడా వ్యాపారీ వెనుక రాజకీయ శక్తులు ఉన్నట్లు సమాచారం.గతంలో కూడా ఆ వ్యాపారి మల్టీపుల్ కాంప్లెక్స్ కట్టడాలా వెనుక ఎన్నో కొంత ఆక్రమన లు ఉన్నట్లు వార్త లు ఉన్నాయి.ఇప్పుడు మళ్ళీ ఈ కట్టడం లో ఆయనే ఉన్నట్లు సమాచారం.మొత్తానికి ఈ మల్టీపుల్ కాంప్లెక్స్ కట్టడం ఆపాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

### కోట్లు గాడించే స్వార్థం..

హన్మకొండ నగరం కోర్టుకు ఆనుకొని ఉన్న స్థలం. కోట్ల విలువ చేసే స్థలం. ఇక్కడ మల్టీపుల్ కాంప్లెక్స్ కడితే వందల కోట్లు వ్యాపారం జరిగే అవకాశం ఉంది. అందుకే సదరు బట్టల వ్యాపారి అట్టి స్థలం పై కన్ను పడింది. ఎలాగో ఇంటి యజమానులను ఒప్పించి పాత ఇంటిని, ఒక పెట్రోల్ బంక్ ను భూస్థాపిత చేసాడు. కానీ అక్కడే ఒక 15ఫీట్ రోడ్ వున్నది అని తెలుసు. అట్టి రోడ్‌ను వివిధ అగ్రిమెంట్ లతో అట్టి రోడ్ మాయం చేసాడు. అక్కడ రోడ్ ఉంటే కాంప్లెక్స్‌కు అనుమతులు రావు. కాంప్లెక్స్ కూడా అక్కడ సెట్ అయ్యే పరిస్థితి ఉండదు. తనకు ఉండబడే పలుకు బడి తో రోడ్ ను మాయం చేసి మల్టీపుల్‌కు తెరలేపారు.

# గంజాయి స్వాధీనం



**ఐనవోలు,ప్రభాతవార్త :** నిషేధిత గంజాయి సరఫరా చే స్తున్న ఒక నిందితుడిని అరెస్టు చేసి రూ.107,18,500ల విలు వ చేసే 214.370 కిలోల గంజాయి స్వాధీన పరుచుకున్నట్లు మామునూరు ఏసిపి ఎన్.వెం కటేష్ సోమవారం ఐనవోలుపోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేక రుల సమావేశంలో వివ రాలు వెల్లడించారు. మహా రాష్ట్ర రాష్ట్రం,బుల్దాన జిల్లా,కుర్హ గ్రామానికి చెందిన శివ సింగ్,డొంగర్ సింగ్ గోటి అనే వ్యక్తి ఖ మ్మం వైపు నుండి వరంగల్ వై పు లీ బీ19 తిశ్రీ 7887 నెంబ ర్ గల కారులో వస్తుండగా ఆ దివారం 12 గంటలకు ఎస్సై ప స్తం శ్రీనివాస్,సిబ్బందితో కలిసి షేర్ ఈ పంజాబీ దాబా సమీ పంలో చింతకుంట క్రాస్ రోడ్ పంతిని గ్రామం హైవే రోడ్డుపై వాహనాల తనిఖీ చేస్తుండగా కారు నడుపుతున్న వ్యక్తి పోలీసులను చూసి తన కారును వె నుకకు తిప్పుకొని వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా పోలీసు లు గ్రహించి అనుమానంతో కారు ఆపి చూడగా కారు డిక్కీలో బ్లూ క లర్ లో ప్యాక్ చేసి బ్రౌన్ కలర్ టేపు చుట్టి ప్యాకెట్స్ ఉం డగా వెంటనే సదర్ వ్యక్తి అట్టి ప్యాకె ట్స్ గంజాయి అని తెలిపాడు.ఈ మేరకు ఇద్దరు పం చులు పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో పంచనామా ని ర్వహించి నిందితుడిని అదుపు లోకి తీసుకొని తన వద్ద గల 2 14.370 కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లు,హోండా సిటీ కారు ను స్వాధీన పరుచుకొని నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి నట్లు తెలిపారు.ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్,సిబ్బంది ని సిపి అభినందించారు.సమా వేశంలో పర్వతగిరి సీఐ బి.రాజ గోపాల్, ఎస్సై పస్తం శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# తల్లడిల్లుతున్న అన్నదాత

మొదటిపేజీ తరువాయి

పండించే రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో సన్నబియ్యం పండించే రైతులకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇస్తున్న ప్రభుత్వ మద్దతు ధరతోపాటు అదనంగా ప్రతి సన్న వరిదాన్యం క్వింటాకు రూ.5వందలు బోనస్‌ను ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతులు సన్నవరి దాన్యం దిగుబడి తక్కువ వస్తుంది,దానితో నష్టపోతామని తెలిసినప్పటికి ప్రభుత్వం ఇస్తామన్న రూ.5వందల బోనస్‌కు ఆశపడి సన్నోడ్లను పండించారు, రాష్ట్రంలో సన్నదాన్యం నిల్వలను పెంచారు .కానీ ప్రభుత్వం ఈ పథకం అమలు చేసిన తరువాత కేవలం వానాకాలంలో మాత్రమే వరిధాన్యం మద్దతు ధరతో పాటు 1,2 రెండు రోజుల్లో రైతులకు రూ.5వందల బోనస్‌ను ఖాతాల్లో వేసి రైతులను అనందపర్చింది.కానీ ఇటీవల యాసంగిలో రైతులు వరిధాన్యం ప్రభుత్వానికి విక్రయించి నెలలు గడుస్తున్నా నేటి వరకు బోనస్ ఇవ్వకపోవడం,తిరిగి మరో 2,3నెలల్లో వానాకాలం వడ్లపంట కూడ వచ్చే సమయం ఆసన్నమౌతున్నా యాసంగి బోనస్ డబ్బులు రైతులకు అందకపోవడంతో అందని ద్రాక్షగా సన్నొడ్ల బొనస్ అందని ద్రాక్షగా మారింది. బొనస్ డబ్బులు ఎప్పుడు వేస్తారా..అసలు వేస్తారా..వేయరా అనే అనుమానంతో ప్రభుత్వంపై విశ్వాసం కొల్పొయి అందొళన చెందుతున్నారు.ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రాష్ట్ర బిపిఎల్ కుటుంబాలకు సన్నొడ్లతో సన్న అన్నాన్ని అందిస్తున్న అన్నధాతలకు ఇచ్చిన మాట తప్పకుండా,వచ్చే వానాకాలం పంట రాకముందే యాసంగి పంట సన్నొడ్ల బొనస్‌ను చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

### అందని ప్రకృతి వైపరీత్యాల పంటనష్టపోయిన ఇన్‌పుట్ సబ్సిడీ ః

ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకునేందుకు ఇచ్చే ప్రోత్సహకమే ఇన్‌పుట్ సబ్సిడీ పథకం. కాలానుగుణవగా సంభవించే ప్రకృతి వైపరీత్యాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన సహాయ నిబంధనల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇటీవల 2025 ఏప్రిల్ 7న మండలంలో అకాల ప్రకృతి వైపరీత్యాల్లో బాగంగా బీభత్సమైన గాలి,వానతో మామిడి, మిర్చి, వరి, పత్తి, మొక్కజొన్న పంటలతో రైతులు తీవ్రనష్టపోయారు.ఈ పంటలను సంబందిత వ్యవసాయ,హార్టీకల్చర్ అధికారులు స్వయంగా వచ్చి క్షేత్ర పరిశీలనలో పొటొలు తీసి,నష్టపరిహారం కోసం నివేదికను ఉన్నతాధికారులకు పంపించామని చెప్తున్నారు.కానీ నాటి నుండి నేటి వరకు అయా పంటలకు సంభందించిన ఇన్‌పుట్ సబ్సిడీకి సంభందించిన సహాయం అందకపోవడంతో రైతులు అందోళన చెందుతున్నారు.ఇది ఇలా ఉంటే ఇటీవల స్వయాన సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పంటనష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద మంజూరి ఇచ్చామని ప్రకటించడంతో,మాకు ఎందకు రాలేదని మహబాద్ జిల్లా వ్యాప్తంగా ఐకేపి,పిఎసిఎల్ కొనుగోలు కేంద్రాలు కలిపి మొత్తం 239ల్లో 1లక్ష 34వేల 156.96 మెట్రిక్ టన్నుల సన్నదాన్యం కొనుగోలుకు గాను రూ.67కోట్ల 88లక్షల జిల్లా వ్యాప్తంగా రైతులకు బొనస్ పడాల్సి ఉన్నట్లు సమాచారం,బొనస్‌కోసం సంబంధిత రైతులు ఆందోళన చెందుతున్నారు.తక్షణమే అధికారులు ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### బోనస్ డబ్బులు రాలే ః కోల యాకయ్య



దొడ్డొడ్లు పండిస్తే ధర తక్కువైనా పంట దిగుబడి ఎక్కువ రావడంతో డబ్బులు కలిసి వచ్చేవి,కానీ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తామనడంతో పంట దిగుబడి తక్కువొచ్చినా బొనస్‌తో కలిసోస్తుందని నన్నాలు కష్టమైన అధిక పెట్టుబడి పెట్టి పండించాను,ప్రభుత్వం ఆస్తానన్న యాసంగి పంట బోనస్ ఇంతవరకు ఇవ్వలేదు.ప్రభుత్వం రైతులతో ఆడుకోవద్దు వెంటనే బొనస్ డబ్బులు చెల్లించి ఆదుకోవాలి.

### వ్యవసాయం చేయడం కష్టమే ః కొత్త చంద్రయ్య



రైతులు పండించే ప్రతి పంటకు యూరియా అవసరమే,అలాంటి ముఖ్యమైన యూరియా పొద్దంతా లైన్లో నిలపడితే ఒక్క భస్తాకూడ దొరికే పరిస్దితి లేదు.ఎకరాల కొద్ది వరి పంట పండియ్యాలంటే యూరియా దొరకకపోతే రైతు పంట నష్టపోయ్యే ప్రమాధం పొంచిఉంది. ప్రభుత్వం రైతులకు సరిపడ యూరియా సరఫరా చేసె విధంగా చర్యలు తీసుకోవాలి.

### సబ్సిడీ ఇంతవరకు ఇవ్వలేదు.. కొత్త సమ్మిరెడ్డి



గత ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలకు,వీచిన గాలులకు తీరా పంట చేతికొచ్చే సమయంలో వరిపంట నేలమట్టం కావడంతో వడ్లన్నీ రాలిపోయాయి,అదే విదంగా మామిడితోటలు కాయలు రాలి తీవ్రనష్టం వాటిల్లింది. నష్టపోయిన వరిపంటలను, మామిడి, పత్తి మిర్చి,మొక్కజొన్న పంటలను వ్యవసాయ,హర్టికల్చర్ అధికారులు పరిశీలించి ఉన్నతాధికారులు నివేదిక ఇచ్చామంటున్నారు తప్పా,ఇంత వరకు రాలేదు.

# కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

**బచ్చన్నపేట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**

కొత్త పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పాకాల కుమార్ మాదిగ



అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచుతామని హామీఇచ్చి, అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ సొమ్మును పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పెన్షన్‌లు పెంచేందుకు డబ్బులు లేవని చెప్తూనే మరోవైపు కమీషన్లు వచ్చే ప్రాజెక్టులకు లక్షలకోట్లు ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, వివిధ గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్షరాస్యత దినోత్సవం

**నర్మెట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**

ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా



గ్రామాలలోని పాఠశాల విద్యార్థులు అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులతో కలిసి ఉపాధ్యాయులు రాలీలు నిర్వహించి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. 100శాతం అక్షరాస్యతను సాధించి మండలాన్ని జిల్లాల్లోనే ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, హెచ్ఎంలు మెరుగు రామరాజు, పగిడిపల్లి దామోదర్, వివో ఏ రోజా, ఉపాధ్యాయులు రావుల రామ్మోహన్ రెడ్డి, రాజకిరణ్, అంగన్వాడీ టీచర్లు నాగమణి, లక్ష్మీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలుపాలి

**బచ్చన్నపేట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**

ఎంపిటిసి, జడ్పీటీసి ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితాలను రాజకీయ పక్షాల నాయకులు సరిచూసుకోవాలని బచ్చన్నపేట ఎంపిడివో మమత అన్నారు. సోమవారం బచ్చన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, రాజకీయ పక్షాలనాయకులు ఓటర్ జాబితాలను ఎంపీడీవో కార్యాలయం నుండి పొందవచ్చు అన్నారు. అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబ న్ధిత అధికారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మల్లికార్జున్, సూపర్డెంట్ శ్రీనాథ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పంకజ, జూనియర్ అసిస్టెంట్లు నితిన్, నర్మదా, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి విశిష్టమైనది..

**నర్మెట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :**

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత విశిష్టమైనదని ఎంపీడీవో అరవింద్ చౌదరి అన్నారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ



ఉపాధ్యాయులకు ఎంఈఓ మడిపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో సోమవారం వినాయక గార్డెన్లో అవార్డుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించే ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలిచి దేశానికి ఉత్తమ పౌరులను అందించాలని అన్నారు. ఈ సందర్భంగా 14మంది ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధాన చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు నీలం వేణుగోపాల్‌రెడ్డి, కీర్తి రమేష్, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్తు మోటార్ల దొంగల అరెస్ట్.

## 6 విద్యుత్ మోటర్లు, రూ 20 వేల నగదు స్వాధీనం.

**చిట్యాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ;**

రైతులు వ్యవసాయ బావులకు అమర్చిన విద్యుత్ మోటార్లను అపహరించిన ఇద్దరు దొంగలను సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు తెలిపారు. రేగొండ మండలం జగ్గయ్యపేటకు చెందిన దబిడ రమేష్, తిరుమలగిరి గ్రామానికి చెందిన సరిగోమ్ముల వెంకటస్వామి లు రేగొండ మండలంలో 8 విద్యుత్ మోటార్లను, చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన ఓ రైతు విద్యుత్ మోటార్లను ఇటీవల అపహరించినట్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం తమ సిబ్బందితో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ వద్ద వాహనాల తనిఖీ చేస్తున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో ఆటోలో గుర్తు తెలియని వ్యక్తులు పరసపడినట్టు చెప్పారు. వాహనం తనిఖీ చేస్తుండగా పరిగెత్తే యత్నం చేసినట్లు పేర్కొన్నారు. వారిద్దరిని ఆరా తీయగా ఆటోలో ఆరు విద్యుత్ మోటార్లు కనుగొన్నట్లు చెప్పారు. వాటిని విక్రయించేందుకు చిట్యాల, మొగుళ్లపల్లి మండల కేంద్రాలకు వెళుతుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ఇద్దరిని విచారించగా, గతంలో విక్రయించిన నాలుగు విద్యుత్తు మోటార్లను విక్రయించగా రూ 24 వేలు రాగా అందులో రూ 4 వేల ను ఖర్చు చేసినట్లు ఒప్పుకున్నారని వివరించారు. వారి వద్ద ఉన్న ఆరు విద్యుత్ మోటర్ల తో పాటు, రూ 20 వేల నగదును స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసి ఇద్దరినీ



రిమాండ్ పంపినట్లు సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు తెలిపారు. ఇద్దరు దొంగలను పట్టుకునేందుకు ఏఎస్ఐ సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుళ్లు సందీప్, అస్లాం, నాగరాజులను సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు అభినందించారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మువీన్ కుమార్

**ప్రభాత వార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 8:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధయ్యుడిగా ఎన్నికైన వావిలాల మువీన్ కుమార్ ,కార్మికశాఖ మంత్రి వివేక్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం జరిగింది అని , ఐటిఐప్రిన్సిపల్ జగన్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు తెలియచేశారు. గత 15 సంవత్సరాలుగా ఏటూరునాగారం ఐటిఐ లోమువీన్ కుమార్ అందించిన సేవలకు గాను ఈ అవార్డ్ అందుకోవడం అభినదించ దగిన విషయం అని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా తోటి అధ్యాపక బృందం, మరియు సిబ్బంది, విద్యార్థులు మువీన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియచేశారు.







# అన్నారం బ్యారేజీలో ఒకరు గల్లంతు..

**-సురక్షితంగా బయట పడ్డ మరొక వ్యక్తి కృష్ణస్వామి**

**-బ్యారేజీ గేట్లు పడవకు తగిలి ప్రమాదం..**

**-గాలింపు చర్యలు చేపట్టిన లభ్యం కానీ వెంకటేష్ ఆచూకి**

**-శోకసంద్రంలో సిరివంచ తాలూక మండలపురం**

**కాళేశ్వరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అన్నారం బ్యారేజీలో ప్రమావశాత్తు నాటు పడవ మునుగడంతో ఒకరు గల్లంతు కాగా మరొక వ్యక్తి ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డ సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు మహారాష్ట్ర



సిరివంచ తాలూక మండలపురంకు చెందిన గడ్డం వెంకటేష్, తూనూరి కృష్ణ స్వామి అనే ఇద్దరు వ్యక్తులు మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని పొక్కూర్ గ్రామంలో నాటు పడవ(ధోని, నేమా)ను కొనుగోలు చేసేందుకు వెళ్లినట్లు తెలిపారు. అనంతరం అట్టి పడవ సహాయంతో గోదావరి నది ద్వారా మహారాష్ట్ర సిరోంచ తాలూక మండలపురంకు బయలుదేరిన క్రమంలో అన్నారం బ్యారేజ్ గేట్లు తగిలి ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈసంఘటనలో గడ్డం వెంకటేష్(40) అనే వ్యక్తి గల్లనంతు కాగా తూనూరి కృష్ణస్వామి ఈదుకుంటూ ప్రాణాలతో సురక్షితంగా బయటపడినట్లు తెలిపారు. సంఘటన తెలుసుకున్న సంబంధిత పోలీసులు వెంకటేష్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయినను వెంకటేష్ ఆచూకి లభ్యం కాలేదు. గల్లంతైన వ్యక్తి వెంకటేష్‌కు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

# SRR ఫౌండేషన్ చైర్మన్, పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 8**

డీజే సెట్టు స్థానిక యాదవ సంఘం వినతి మేరకు ఈ రోజు వారికీ అందించిన SRR ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, రాయపర్తి BRS గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, యాదవ సంఘము పెద్ద మనిషి పెద్దగోళ్ళ రాజు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు


**నోటిఫికేషన్**

**పత్రికా ప్రకటన ద్వారా అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన 3 రికార్డు అసిస్టెంట్స్, 2 సబార్డినేట్స్, 1 సెక్యూరిటీ గార్డ్**

ఉద్యోగాల భర్తీకి మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేసముద్రం మాన్ పవర్ సరఫరా చేయడానికి **నవ్యశ్రీ ఏజెన్సీ అండ్ సర్వీసెస్** మహబూబాబాద్ జిల్లా వారికి అనుమతి నివ్వడమైనది దిగువ చేపట్టిన షెడ్యూల్ ప్రకారం నియామక ప్రక్రియ చేపట్టబడును. **రికార్డ్ అసిస్టెంట్ : విద్యా అర్హత: 12th pass. సబార్డినేట్స్ మరియు సెక్యూరిటీ గార్డ్. విద్యార్హత : 10th pass.** వయస్సు 18 సంవత్సరాల నుండి 46 వరకు. నోటిఫికేషన్ జారీ 09/09/2025. దరఖాస్తు స్వీకరణ 09/09/25 నుండి 10/09/25 (ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు) దరఖాస్తు పరిశీలన 11/09/25. అభ్యర్థుల ఎంపిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వారు నిర్దేశించిన అన్ని సంబంధిత అర్హత ప్రమాణాలు మరియు నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ ఉంటుంది. మహబూబాబాద్ జిల్లా వాస్తవ్యులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

చిరునామా :
**నవ్యశ్రీ ఏజెన్సీ & సర్వీసెస్**
H.No.5-3-83 సీతారాంపురం మరిపెడ మున్సిపాలిటీ
మహబూబాబాద్ జిల్లా. సెల్ నెంబర్ : 9618926696




# కాటారం పంచాయతీలో పడకేసిన పారిశుధ్యం

**-బిఆర్ఎస్ యూత్**

**మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్**

కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పడకేసిందని బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్ సోమవారం ఆరోపించారు. ఈసందర్భంగా రామిళ్ళ కిరణ్ మాట్లాడుతూ..వర్షాలు పడడం వలన ఎక్కడికక్కడ పిచ్చి మొక్కలు గానీ, నాలల్లో నీళ్ల గానీ, మురుగు నీళ్ల గానీ నిల్వ ఉండడం వల్ల గ్రామ పంచాయతీ పరిధిలో విష జ్వరాలతో పిల్లలు, పెద్దలు ఇబ్బంది పడుతున్నారన్నారు. దోమల బెడద ఎక్కువైపోయి ప్రజలు ఆస్పత్రుల పాలైనా గానీ, శ్రీధర్‌బాబు సొంత మండలానికి చెందిన కాటారం గ్రామ పంచాయతీలో మంత్రి పని చూస్తే మాత్రం శూన్యంగానే ఉన్నదని అన్నారు. ప్రతి వాడకూ వెళ్ళి చూస్తే అధ్వాన పరిస్థితులు తప్ప పరిశుభ్రత కరవు అయ్యిందని ఆరోపించారు. 14 వాడలకి వెళ్ళి చూస్తే ప్రతి వాడలో ఎక్కడికక్కడ చెత్త అనేది పేరుకుపోయి



ఉన్నదన్నారు. పందులు స్వైర విహారం చేస్తున్నాయని, 14 వాడలలో ఒక్క వాడను కూడా గొప్పగా చెప్పుకోవడానికి ఏమీ లేదని విమర్శించారు. కనీసం గ్రామ పంచాయతీ అధికారి గానీ, స్పెషల్ అధికారి గానీ స్పందించకపోవడం దారుణం అని అన్నారు. అదే విధంగా సంవత్సరన్నర నుండి గ్రామ పాలన లేక, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు లేక, వార్డు మెంబర్లు లేక పారిశుద్యం అనేది వెనకబడిపోతున్నదన్నారు. అధికారులు ఫోటోల కోసం మాత్రం మెయిన్ రోడ్డును నీట్‌గా ఊడవడం జరుగుతుందన్నారు. మెయిన్ రోడ్డును శుభ్రం చేసి మేము గ్రామ పంచాయతీ అంతా పరిశుభ్రంగా ఉన్నదని చెప్పేసి వాళ్ళ ఫోటోలు కలెక్టర్‌కి పెడుతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో చూస్తే కనీసం ఒక మొక్కను కూడా తీసి పక్కకేసిన పరిస్థితి లేదన్నారు. కనీసం స్థానిక ఎన్నికలు ఓట్లు వస్తాయన్న భయంతో నైనా ప్రజలకి మేలు చేసి పారిశుద్యం పైన దృష్టి పెట్టాలన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదో అర్థం చేసుకోవాలన్నారు. నిజంగా చెప్పాలంటే గ్రామ పంచాయతీ పరిధిలో కోతుల బెడద ఎంత ఘోరంగా ఉన్నదంటే మనుషులకన్నా ఎక్కువే కాటారం గ్రామ పంచాయతీలో కోతులే కనబడుతున్నాయన్నారు. కనీసం వాటిని కూడా పట్టే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా మంత్రి శ్రీధర్‌బాబు స్పందించి, సొంత మండలం అయిన కాటారం సబ్ డివిజన్ గుండెకాయ అయిన కాటారం గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులకైనా నిధులు కేటాయించి, ఇక్కడ ఉన్న ప్రజల ఆరోగ్యాలపై చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకుడు మానేం రాజబాబు ఉన్నారు.

## జీపి కార్మికున్ని పరామర్శించిన తోట జనార్ధన్

కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్న సబ్‌స్టేషన్ పల్లెకు చెందిన తోట శేఖర్ శనివారం కాటారం మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని కారు అతి వేగంగా ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మరొక కార్మికుడు పాడి సత్యం రాజుకు కూడా గాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న కాటారం మాజీ ఎంపిటీసీ తోట జనార్ధన్ భూపాలపల్లి 100పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తోట శేఖర్‌ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని శేఖర్ కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.

## రాష్ట్ర స్థాయి కళోత్సవాలకు కేజీబివి విద్యార్థుల ఎంపిక

కాటారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం జిల్లా స్థాయి కళోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కాగా కాటారం కేజీబివిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె.పరిమళ, 9వ తరగతి చదువుతున్న డి.అలేఖ్య, యం.హరిప్రియలు సాంగ్(మ్యూజిక్ గ్రూప్) విభాగంలో రాష్ట్ర స్థాయి కళోత్సవాలకు ఎంపికయినట్లు కస్తూరిబా ప్రిన్సిపాల్ చల్ల సునీత తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను కస్తూరిబా సిబ్బంది అభినందించారు.

## స్థానిక ఎన్నికలపై ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్షా

మహాముత్తారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన రాజకీయ పార్టీల నాయకులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సమావేశంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి, తెలుగుదేశం పార్టీలకు సంబంధించిన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. తహసీల్దార్ దండు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.



## మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా పెంటి శ్యామ్

కాళేశ్వరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కాళేశ్వరం గ్రామానికి చెందిన పెంటి శ్యామ్ మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా, ఉత్తమ సిఆర్‌పిగా పెంటి సతీష్ సోమవారం ఎంపికయ్యారు. వారికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మండల విద్యాధికారి బాల్నే ప్రకాష్ బాబు, సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఎంపికైన ఇరువురికి ఉత్తమ ఉపాధ్యాయ, సిఆర్‌పి అవార్డు ప్రధానం చేశారు. వారిని కాళేశ్వరం జిల్లా పరిషత్ ఇంచార్జ్ హెచ్ఎం దోనికల రాజేందర్, శ్రీధర్, గ్రామస్తులు, విద్యార్థులు, సహచరులు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన మేనేజర్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

మహాముత్తారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన బ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన మధుకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానం చేసిన వారిలో సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రాజు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, సీనియర్ నాయకులు ఒలవు శంకరయ్య, నూకల రవి, మహాముత్తారం మాజీ ఉపసర్పంచ్ వేముల మధూకర్, మహా ముత్తారం టౌన్ యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులు

**-మహాముత్తారం తహశీల్దార్ దండు శ్రీనివాస్**

**-అవార్డు పొందిన ఉపాధ్యాయులు రెట్టింపు ఉత్సాహంతో సాగాలి**

**-మహాముత్తారం మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి**

**-మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

మహాముత్తారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో పనిచేస్తు న్న ఉపాధ్యాయులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సోమవారం దొబ్బలపాడు టీజీ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యారంగంలో విశేష సేవలు చేసిన వారికి ఈ అవార్డులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులు రెట్టింపు ఉత్సాహంతో బాధ్యతతో పని చేస్తు, మిగత ఉపాధ్యాయులకు మార్గదర్శులుగా ఉండాలని, విద్యార్థులను అన్నీవిధాలుగా తీర్చిదిద్ది మండలంను జిల్లాలో ముందు వరుసలో నిలపాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి తహసీల్దార్ దండు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ..ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులు అని అదేవిధంగా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా మహాముత్తారం మండలకేంద్రంలో పనిచేస్తున్న కే.జయ మధుకర్ రావు యుపిఎస్ బోర్లగూడెంలో పనిచేస్తున్న జి.భాస్కర్, యుపిఎస్ నిమ్మగూడెంలో పనిచేస్తున్న టి.రాజేంద్రన్, ఆశ్రమ స్కూల్లో పనిచేస్తున్న జి.మల్లారెడ్డి కేజీబీవీలు పనిచేస్తున్న చైతన్య, దొబ్బలపాడులో పనిచేస్తున్న ఎండి షరీఫ్, ములుగుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతారాణి, గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు, మహాముత్తారం ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్న ఎం.కవిత, పోలంపల్లి ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్న ఎం.తిరుపతి, స్తంభంపెల్లి పాఠశాలలో పనిచేస్తున్న కే.పద్మ, పోలారంలో పనిచేస్తున్న వెంకటనారాయణ, యామనపల్లి పాఠశాల పనిచేస్తున్న భాగ్యలక్ష్మి ఎంఆర్సి కో-ఆర్డినేటర్ ఎస్.రోజా అదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన దాసరి రాజేంద్రప్రసాద్ జడ్పీహెచ్ఎస్ ములుగుపల్లి, అజ్మీర రవీందర్ యుపిఎస్ నిమ్మగూడెంలకు అతిథుల చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మహాముత్తారం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సురేందర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్, కస్తూరిబా ఎస్ఓ చైతన్య, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు తిరుపతి, రవినాయక్, రవీందర్, రాంసింగ్, బుచ్చిరాములు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్టీల నాయకులతో ఎంపిడివో సమావేశం

దుగ్గొండి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



రాభోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపిటిసి, జడ్పిటిసిల అఖిల పక్షాలతో సోమవారం మండల పరిశత్ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా ఎంపిడివో డా.లెక్కల అరుందతి మాట్లాడుతూ మండలంలోని ఓటర్ పోలింగ్ స్టేషన్స్ పోలింగ్ ముసాయిదా జాబితా ప్రదర్శనపై సమావేశం జరిగింది. మండలంలో 34 గ్రామాలు ఉన్నాయి. 12 ఎంపిటిసి స్థానాలు, 67 పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు 37067 ఉన్నారన్నారు. అనంతరం తొగర్రాయి గ్రామాన్ని ప్రత్యేక ఎంపిటిసిగా ఉంచాలన్నారు. గిర్నిబావి, మందపల్లి, పీజీతండా గ్రామాలను కలిపి, గిర్నిబావిని ఎంపిటిసిగా ఏర్పాటు చేయాలని ఎంపిడివోకు అఖిల పక్షాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, బిజెపి మండల అధ్యక్షుడు నేదూరి రాజేందర్, నాయకులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, కొమ్మ లక్ష్మయ్య, కామ శోభన్‌బాబు, శ్రీరామోజు ప్రభాకర్, ఆవుల నర్సింహారెడ్డి, బండి రాజమల్లు, అమ్మ రిహిత్, సాంబయ్య, కూస రమేష్, తొగరు వెంకటేశ్వర్లు, గుండెకారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో ఏ పనినైనా సాధించవచ్చు

దుగ్గొండి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



సమాజంలో ప్రతి ఒక్కరు చదువుకుంటే ఏ పనినైనా సాధించవచ్చునని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ప్రధాన ఉపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు గ్రామ పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించి మానవ హారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ, కుటుంబ అభివృద్ధికి చదువుకోవాలన్నారు. చదువుకున్న వారికి మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఉపాద్యారాల్లు సరిత, సుశీల, సంధ్యారాణి, ఐలయ్య, కిరణ్‌కుమార్, హైమ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేబల్లె గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని రేబల్లె గ్రామంలో కేశవపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం 150మందికి వైద్య ఆధికారి విజయ్‌కుమార్ అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. పలువురికి రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. ఈ శిబిరంలో హెచ్‌వి రమాదేవి, మలేరియా సూపర్‌వైజర్ గొడిశాల భాస్కర్‌గౌడ్, ఏఎన్ఎం యశోద, ఆశా కార్యకర్తలు హేమలత, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.



## ప్రకృతిని పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించాలి

-మానవాళి మనుగడను సాగిస్తున్నది భూగోళం ఒక్కటే

-పర్యావరణ ప్రేమికుడు గ్రీన్ వారియర్ జేవిఎస్ చంద్ర శేఖర్

-ఘనంగా పర్యావరణ దినోత్సవ అవగాహన కార్యక్రమం

కాళేశ్వరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దొరికల రాజేందర్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అనే అంశంపే ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు గ్రీన్ వారియర్ జేవియస్ చంద్రశేఖర్ సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..భూగోళంపై సమస్త ప్రకృతి వ్యవస్థలను పరిరక్షిస్తూ వాటిని భవిష్యత్ తరాలకు భద్రంగా అందించాలనే లక్ష్యంతో ప్రపంచ దేశాలు పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించి 50సంవత్సరాలు నిండినట్లు తెలిపారు. గడిచిన 5దశాబ్దాలలో వాయు కాలుష్యం నుండి ఆహార వ్యర్థాల వరకు ప్రకృతితో ముడిపడ్డ అనేక అంశాలపై దృష్టి సారించి పర్యావరణ దినోత్సవం అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు. కాగా సోమవారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఒకే ఒక్క భూమి' అనే నినాదంతో పర్యావరణ సమతుల్యత కోసం అందరూ నడుం బిగించి భూమాత పరిరక్షన సుసాధ్యం చేసుకోవాలని ఐరాస పిలుపినిచ్చినట్లు తెలిపారు. విశ్వంలో లక్షలాది నక్షత్ర మండలాలు, వాటిలో లక్షలాది గ్రహలు ఉన్నా అందులో మానవాళి మనుగడకు సాగిస్తున్నది భూగోళం ఒక్కటే అని గుర్తిస్తే మానవాళి భవిష్యత్తుకు భరోసా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు సువర్ణ, జ్యోతి, శ్రీధర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణిత-రసాయనశాస్త్రంలో ఉచిత ఆన్‌లైన్ శిక్షణ

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 8 ప్రభాతవార్త :

ఫెర్మాట్ ఎడ్యుకేషనల్ అకాడమీ జాతీయస్థాయి ప్రవేశపరీక్ష ఐఐటీ జామ్ 2026కు గణితశాస్త్రం, రసాయన శాస్త్రంలలో ఉచిత ఆన్లైన్ కోచింగ్ ఇస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ శైలజ. జి తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఐఐటీ జామ్ పీజీ ఎంట్రన్స్ కొరకు డిగ్రీ విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గతంలో అకాడమ్ ద్వారా శిక్షణ తీసుకున్న అభ్యర్థులు ఐఐటీ, ఎన్ఐటి సెంట్రల్ యూనివర్సిటీలలో మాస్టర్స్ పూర్తి ఉద్యోగ అవకాశాలు సాధించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. తెలుగు రాష్ట్రాల విద్యార్థుల్లో ఐఐటి జాంపై అవగాహన పెంచి ఎక్కువ మంది విద్యార్థులను మాస్టర్స్ చేయించాలని ముఖ్య ఉద్దేశంతో ఈ ఆన్లైన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల గణిత అధ్యాపకులు డాక్టర్ టి. నాగయ్య, మంగళవారం సాయంత్రం ఆన్లైన్లో ఉచిత కోచింగ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెంబర్‌ను 9701275354 సంప్రదించగలరు.

## నేడు కేయూలో కాళోజి నారాయణరావు జయంతి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :

ఈనెల 9న ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో ఉదయం 10.30 నిమిషాలకు కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించే కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు, ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకావాలని కోరుతూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సర్కులర్ విడుదల చేశారు.

## ప్రభుత్వ యూనివర్శిటీలను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :




భారతదేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ యూనివర్సిటీల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలోనీ మానవీయ శాస్త్ర భవనంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్ బిరెడ్డి జశ్వంత్ వహించగా, ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బస్ హాజరై మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ యూనివర్సిటీల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు ఇవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి వహిస్తూ ప్రైవేట్ కార్పొరేట్ యూనివర్సిటీలకు కొమ్ముకాస్తూ విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ఈ దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలను దెబ్బతీసే కుట్ర చేస్తున్నారన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో చదివే విద్యార్థులకు సరైన మౌళిక సదుపాయాలు, హాస్టల్స్ భవనాలు, తరగతిగదులు, రెగ్యులేరు ప్రొఫెసర్లు లెక్చరర్లు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాను రాను ప్రభుత్వ యూనివర్సిటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను తగ్గిస్తూ వస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యూనివర్సిటీల సమస్యలను పరిష్కరించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిధులను కేటాయించాలన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ లోధ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ గడ్డంకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎంపార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు ఇస్మాయిల్, పవన్ కుమార్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేయూలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్‌పైన అవగాహన

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 8 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ సెల్ (ఐపీఆర్) ఆధ్వర్యంలో ఈనెల9(మంగళవారం) ఉదయం 11.00 గంటలకు పరిపాలన భవన ప్రాంగణం లోని సెనెట్ హాల్‌లో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పై రెండవ అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తునట్టు విశ్వవిద్యాలయ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ సెల్ నోడల్ ఆఫీసర్ ఆచార్య ఎన్. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం గౌరవ అతిథిగా హాజరు అవుతారని, హైదరాబాద్ ఐ.ఐ.సి.టి. సీనియర్ సైంటిస్టలు డాక్టర్ సంజిబ్‌పాల్, డాక్టర్ గుర్రపురాజు విస్తృత ఉపన్యాసం చేస్తారని డాక్టర్ ప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

## విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి

బయ్యారం,ప్రభాత వార్త,సెప్టెంబర్ 8.



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని జగ్గుతండ పంచాయతీ పరిధిలో బంజర తండ గ్రామానికి చెందిన యువరైతు బానోత్ కుమార్ (26)తన వ్యవసాయ భావి వద్ద మోటార్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ గురై సోమవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.ఎస్ఐ తిరుపతి వివరణ కోరగా బంజరతండ లో రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు సమాచారం ఉన్నదని తెలిపారు.మృతుడు బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు. మృతుడు తండ్రి చిన్నతనంలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.తనకున్న కొద్దిపాటి వ్యవసాయంతో జీవనం సాగిస్తున్నట్లు సమాచారం.ఈ దుర్ఘటనతో బంజార తండా వాసుల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# వారం రోజుల్లో మేడారం వస్తా..సీఎం రేవంత్ రెడ్డి

**మేడారం ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష.**
**ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్న సీఎం.**
**మేడారం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించిన అధికారులు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**మేడారం మహా జాతర నిర్వహణ పనుల పై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. జాతర నిర్వహణ సమయం సమీపిస్తున్న కొద్ది మేడారం జాతర అభివృద్ధి పనులపై సంబంధిత శాఖ అధికారులతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి సీతక్క గత కొద్ది రోజులుగా మేడారం మాస్టర్ ప్లాన్, మేడారం జాతరలో శాశ్వత నిర్మాణాలు, భక్తులకు కల్పించే సౌకర్యాలపై రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో సమావేశ నిర్వహిస్తున్నారు. దేశం మొత్తం గర్వించేలా మేడారం జాతర నిర్వహించాలని ఇప్పటికే పలుమార్లు మంత్రి సీతక్క అనేక వేదికలపై మేడారం జాతర ప్రాముఖ్యతను చాటి చెప్పిన విషయం పాఠకులకు విధితమే. ఈ క్రమంలో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేడారం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.మేడారం మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.మేడారం అభివృద్ధికి సంబంధించి పలు నమూనాలను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు.గిరిజన సాంప్రదాయాలను గౌరవిస్తూ, ఆలయ పూజారుల సలహాలు సూచనలతోనే ఆలయ ప్రాంగణాన్ని అభివృద్ధి పరచాలన్నారు.మేడారంలో అభివృద్ధి పనులు 100 రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సహజత్వం ఉట్టిపడేలా పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో ఆలయ నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ప్రాంతాలవారీగా చెక్ డ్యామ్ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. మేడారం అభివృద్ధికి సంబంధించి స్థానిక సాంప్రదాయాలను గౌరవించడంతో పాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని మరో మారు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య,పౌష్టిక ఆహారాన్ని అందించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**
**అధికారులు హాస్టల్స్, పాఠశాలలను తరచూ తనిఖీలు చేయాలి.**
**వార్డెన్ నుండి డిఈఓ వరకువిధులు సక్రమంగా నిర్వహించాలి.**
**అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం డి,ఏపిఓ,ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల, హాస్టల్స్ లలో విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న విద్యా,ఆహారం పై అధికారులు హాస్టల్స్, పాఠశాలలు తరచూ తనిఖీలు చేయాలని సూచించారు.వార్డెన్ నుండి డిఈఓ వరకు అందరు విధులు సక్రమంగా నిర్వహించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా.. అని ప్రశ్నించారు.హాస్టల్స్ పరిసరాలు శుభ్రత, విద్యార్థులకు విద్యానందిస్తున్న తీరును పరిశీలించాలని అన్నారు. తనిఖీలో సిబ్బంది పని తీరు సరిగా లేకుంటే చర్యలు తీసుకోవాలని లేనిచో, మీ పై చర్యలు తీసుకోబడతాయనీ కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్.మహేందర్ జి, ఏపిఓ వసంత రావు, డిఈఓ సిద్దార్థ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్ నాయక్, బిసి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## టిఆర్ఎఫ్ చెక్ ఇప్పించిన ఏఎన్ఎస్ జిల్లా అధ్యకుడు కుంజ మహేష్.

**ప్రాజెక్ట్ అధికారి సేవల పట్ల హర్షం వ్యక్తం చేసిన మహేష్..**



**వెంకటాపురం,ప్రభాత వార్త**
వెంకటాపురం(నూగూర్) మండల పరిధిలో ఉన్న లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళా ఇర్ప.లక్ష్మి వాగు దాటుతున్న సమయంలో వరద ఉధృతికి వాగులో పడిపోయి ఆగస్టు 13 న చనిపోయింది. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలనీ ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా ని ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ కోరినట్లు తెలిపారు.ఏఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ ప్రతి పాదన మేరకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా బాధిత కుటుంబానికి ఇరవై ఐదు వేల రూపాయలు టిఆర్ఎఫ్ నిధుల కింద మంజూరు చేసినారని ప్రకటనలో తెలిపారు. సోమవారం ఇరవై ఐదు వేల రూపాయల చెక్ ని ఏపిఓ వసంత రావు చేతుల మీద నుండి కుంజ మహేష్ ఇర్ప ముత్తయ్యకు అందజేశారు. అనంతరం కుంజ మహేష్ మాట్లాడుతూ ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. గతంలో మొక్కజొన్న రైతులు చనిపోయిన సందర్భంలో కూడా టిఆర్ఎఫ్ నిధుల నుండి 125000 వేల రుపాయలు తక్షణ సహాయం కింద అందించినట్టు మహేష్ తెలిపారు. లక్ష్మీపురం గ్రామానికి ఒక పాఠశాల కూడా మంజూరు చేయాలనీ,రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ అధికారిని మహేష్ కోరినట్లు తెలిపారు.

## ఇంటింటి సర్వే నిర్వహించిన వైద్య బృందం..

**వెంకటాపురం అర్బన్,ప్రభాత వార్త**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదిర వైద్య అధికారి భాస్కర్ ఆదేశాల మేరకు సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఒక్కొక్క ఆశా కార్యకర్త 20 ఇళ్లను సందర్శించాలని మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి డాక్టర్ భాస్కర్ ఆశా కార్యకర్తలకు సూచించారు.సర్వేలో భాగంగా కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్య అడిగి తెలుసుకోవాలని,వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.కాచి చల్లార్చిన నీళ్లని త్రాగాలని, వేడి ఆహారమే భుజించాలని గ్రామస్తులకు సూచించారు. శాంతినగర్ , ఎస్సీ మరిగూడెంలో వైద్యశిబిరం నిర్వహించామని తెలిపారు. గర్భవతులు ఆరుగురు బాలింతలు ఇద్దరు, మధుమేహం, రక్త పోటు వ్యాధి గ్రాస్తులకు మందులు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 49 మందికి వైద్య పరీక్షలు చేసినట్టు వైద్యుడు భాస్కర్ తెలిపారు.హెల్త్ సూపర్ వైజర్ కోటి రెడ్డి, స్టాఫ్ నర్స్ స్వప్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**గృహ నిర్మాణ శాఖ 13, భూ సమస్యలు 10, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 02,ఇతర ఇతర శాఖలు 15.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త** కలెక్టరేట్ సమావేశ మందిరంలో



సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్జీదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 49 ధరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు వేగవంతంగా అర్జీ దారుల సమస్యలు పరిష్కరించడానికి చొరవచూపాలని సంబంధిత శాఖ అధికారుల జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న స్థానిక సంస్థల తుది ఓటరు జాబితా.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల



ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తన కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిప్యూటీ సిఈఓ రాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పూసూర్ వాగు పై వంతెన నిర్మాణం చేపట్టాలి

**సీతారాంపురం రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి**

**పి వోకు వినతి పత్రం అందజేసిన ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఇరుప శీను**





**ప్రభాతవార్తఏటూరు నాగారం సెప్టెంబర్ 8:** వెంకటాపురం మండలంలోని సీతా రాంపురం రోడ్డు నిర్మాణ పనులు , మరియు పూసూర్ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టి,ఏ,జి,ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారిని చిత్రా మిశ్రా ఐఏఎస్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టి,ఏ,జి, ఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఇరుప శీను మాట్లాడుతూ గతంలో సీతా రాంపురం నుంచి ఆల్బాక వరకు రోడ్లు 42 రోడ్డుతో పాటు, పూసుర్ వాగు కల్వర్టు నిర్మాణం కొరకు 3,59,000 రూ, మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించలేధని, ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన రోడ్ల నిర్మాణం చేపట్టడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు ,అదేవిధంగా వర్షాకాలం వస్తే సీతారాంపురంలో ఉన్న గ్రామ ప్రజలు వాగులు ఉండటం వలన జ్వరం వచ్చిన, మరియు ఏదేని అత్యవసర పరిస్థితులను నెలకొన్న, అదేవిధంగా గర్భిణీ స్త్రీలు కూడా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా సీతారాంపురం బావిలో బురద నీరు ఉండటం వలన పేద ప్రజలు అవే నీరు తాగి టైపాయిడ్ మలేరియా డెంగు లాంటి జ్వరాలు బారిన పడుతున్నారని, వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శంకర్, మల్లయ్య ,నగేష్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన

**మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునే దాకా పోరాటం చేస్తాం**

**బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**



**ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాత వార్త :** పారిశుద్ధ కార్మికుని ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనేనని దీనికి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బడే నాగజ్యోతి కార్యకర్తలతో కలిసి ఏరియా హాస్పిటల్ నుండి బస్టాండ్ వరకు బిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఐదు నెలల నుండి వేతనం అందించడం లేదని ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు మైదం మహేష్ అధికారులను కోరిన కూడా జీతం ఇవ్వలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మైదం మహేష్ ఆత్మహత్య కు కారణం కాంగ్రెస్ సర్కార్ రే కారణమని విమర్శించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క బాధ్యత వహించి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణం పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. మంచినీళ్లు అనుకొని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోను సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన సర్కారీ ఇలాంటి దుర్మార్గానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. తప్పుడు చర్యలతో ప్రభుత్వ ఘోర వైఫల్యం కప్పు పుచ్చుకోలేరని బడే నాగజ్యోతి హెచ్చరించారు. మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టమని, కార్యక్రమం ద్వారా వచ్చిన మొత్తాన్ని వారి కుటుంబానికి అందిస్తామని బడే నాగజ్యోతి తెలియజేశారు. మైదా మహేష్ కుటుంబానికి న్యాయం జరిగే దాకా ప్రభుత్వంపై పోరాట చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయ్ రామ్ నాయక్, గొర్రె సమ్మయ్య, కోగిల మహేష్, వేల్పుల సత్యం, ఆకుతోట చంద్రమోళి, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, గడ్డమీది భాస్కర్, యూనిస్, మాదం సాగర్, వాంకుడోత్ రాందాస్, దూడబోయిన శ్రీనివాస్, గజ్జి నగేష్, సోహెల్, కోడపాక మహేందర్, జట్టి పున్నం, దేవర రాజు, ఇరుప విజయ, మర్రి అంకుష్, ఎండి ఖాసీం, ఆరెపల్లి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు.

**మంగపేట సెప్టెంబర్8, ప్రభాతవార్త .**

విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల మీదనే ఆధారపడి ఉంటుందని , ఉపాధ్యాయులే భావి తరాల నిర్మాతలని మండల విద్యాశాఖ అధికారి పోదెం మేనక అన్నారు.సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంనకు మండల విద్యాశాఖ అధికారి సభాధ్యక్షులు గా వ్యవహరించగా మండలపరిదిలోని కమలాపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ ,తిమ్మంపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భిక్షం ,వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు,హాజరు కావడం జరిగింది.ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా పనిచేస్తూ, నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని కమలాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ అన్నారు. మండల స్థాయిలో అవార్డు గ్రహీతలు మున్ముందు జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాక్షి ంచారు. సమాజంలో గురువుకి సముచితమైన స్థానం ఉందని , ప్రస్తుత పరిస్థితిలో ఉపాధ్యాయులు వైవిధ్యభరితమైన బోధన పద్ధతులను అలవర్చుకుంటూ ఇంకా ఎక్కువగా



శ్రమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. తరువాత మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసము ఎంపిక చేసిన ఉపాధ్యా యులు పీ .నాగేశ్వరావు, హేచ్. ప్రవీణ్,.లక్ష్మయ్య సుమలత, నాగరాజు, వనిత, రఘుపతి,భాగ్యలక్ష్మి శ్రీ, సిబ్బంది నుండి డేటా ఎంట్రీ ఆపరేటర్ డి.శ్రీధర్,లను శాలువ,మెమెంటో లతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలపరిదిలోని వివిధ ఉపాధ్యాయ సంఘ బాధ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి.

**బయ్యారం,ప్రభాత వార్త,సెప్టెంబర్ 8.**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని జగ్గుతండ పంచాయతీ పరిధిలో బంజర తండ గ్రామానికి చెందిన యువరైతు బానోత్ కుమార్ (26)తన వ్యవసాయ భావి వద్ద మోటార్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ గురై సోమవారం మృతి చెందినట్లు స్థానికులు



తెలిపారు.ఎస్ఐ తిరుపతి వివరణ కోరగా బంజరతండ లో రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు సమాచారం ఉన్నదని తెలిపారు.మృతుడు బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు. మృతుడు తండ్రి చిన్నతనంలోనే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.తనకున్న కొద్దిపాటి వ్యవసాయంతో జీవనం సాగిస్తున్నట్లు సమాచారం.ఈ దుర్ఘటనతో బంజార తండా వాసుల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## మంగపేట లో కళా ఉత్సవ్.

**మంగపేట సెప్టెంబర్8, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని మంగపేట హైస్కూల్ ఆవరణలో అంగరంగ వైభవంగా కళా ఉత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసినారు కళా ఉత్సవం లో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్, పాటలు, నృత్య ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే కళా ఉత్సవ కార్యక్రమానికి పంపించడం జరుగుతుంది. గెలుపొందిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారిని పొడెం మేనక అభినందించారు.




## భూక్య జంపన్న ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 8:**



బి ఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అధ్యర్యంలో మెగా జాబ్ మేళా సోమవారం మండల కేంద్రంలోని బి ర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగాబి ఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విచ్చేసి కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం భూక్య జంపన్న ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారని అభినందించారు . ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులుసుమారు 200 మ మంది పాల్గొన్నారు.అందులో 80 మంది వివిధ వివిధ కంపెనీలలో ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేయడం జరిగిందనన్నారు ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ , మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య , ఎస్.కె కుర్బాన్ అలీ, కన్నాయి గూడెం మండలం అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణయ్య తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, జాడిబో జ రావు, గండేపల్లి నరసయ్య,దిడ్డి మోహన్ రావు, మెరుగు వెంకటేష్ కావిరి చిన్ని కృష్ణ, పలు కంపెనీల హెచ్ఆర్వోలు , నిరుద్యోగ యువతి యువకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడుతే ముందస్తు అరెస్టులు చేయించ డం దుర్మార్గమైన చర్య



**మంగపేట సెప్టెంబర్8, ప్రభాతవార్త.** జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్ట డికి జాతీయ మాల మహా నాడు పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్ట డికి బయలుదేరిన జాతీయ మాల మహా నాడు నాయకులను మంగపేట పోలీసులు ఉదయమే ఇంటికి వెళ్లి ముందస్తు అరె స్టులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం అత్యంత దారుణ మని చిట్టి మల్ల స మ్మయ్య ఆవే దన వ్యక్తం చేశారు.ఇ ప్పటికైనా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభు త్వం కళ్లు తెరిచి జీవో నంబర్ 99 సవ రించి రోస్టర్ పాయిం ట్ 22 నుండి 16 ప్యాంటు తగ్గించాలి మాల విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా మా లలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేసి అడ్డుకు న్నా కూడా రాబోయే రోజుల్లో ఈ ప్రభు త్వానికి తగిన బుద్ధి చెప్తారని చిట్టి మల్ల సమ్మయ్య హెచ్చ రించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ములుగు జిల్లాలో అనేకమంది మాల సోదరులను ఈ కాం గ్రెస్ ప్రభుత్వం నిర్బం ధించి ఆపినంత మా త్రాన ఈ ఉద్యమం ఆగదని మళ్లీ జాతీ య మాల మహా నాడు పిలుపుమేరకు పెద్ద ఎత్తున ఉద్య మించి ఈ ప్రభుత్వా నికి తగిన బుద్ధి చె ప్తామని అన్నారు. ముందస్తు అరెస్టు అయినా వారి లో రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య,రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్,జిల్లా అధ్య క్షులు కర్రీ శ్యాంబా బు,మండల అధ్య క్షులు మంచాల నా గేంద్ర కుమార్,జిల్లా నాయకులు కర్రీ శ్రీను,బియ్యం శ్రీను, గంగేర్ల వెంకటేశ్వర్లు, జానపట్ల జయరా జ్ తదితలు ఉన్నారు.

## అక్రమ కేసులపై న్యాయస్థానాల్లో పోరాడుదాం

(సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్

:హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీ ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ద్యాస్య వినయ్ భాస్కర్ తో బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ హనుమకొండ వరంగల్ జిల్లా బాధ్యులతో సోమవారం రోజున కేటీఆర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో యూరియా కోసం, కాళేశ్వరం పై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలపై, బీసీ 42 శాతం రిజర్వేషన్ల కోసం హనుమకొండ చౌరస్తాలో ధర్నా నిర్వహించిన నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారని లీగల్ సెల్ బృందం ఈ సందర్భంగా కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వారితో కేటీఆర్ మాట్లాడుతూ... గులాబీ శ్రేణుల పక్షాన ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ పోరాడుతుందని అన్నారు. అక్రమ కేసులకు భయపడబోమని, బీఆర్ఎస్ శ్రేణులకు ఉద్యమాలు కొత్త కావని తెలిపారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించిన ప్రజల తరపున పోరాడుతామని, వారి హక్కుల సాధన కోసం నినదిస్తామని



పునరుద్ఘాటించారు. వినయ్ అన్నకు కేసులు, ఉద్యమాలు కొత్త కావని, ప్రతినిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతున్నారని కొనియాడారు. బీఆర్ఎస్ హనుమకొండ, వరంగల్ జిల్లా లీగల్ సెల్ సైతం అద్భుతంగా పనిచేస్తుందని అన్నారు. పార్టీ శ్రేణుల పక్షాన, పేదల పక్షాన లీగల్ సెల్ పోరాడుతుందని తెలిపారు. కాగా లీగల్ సెల్ బాధ్యులు సీనియర్ న్యాయవాది తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, వినోద్ కుమార్ కేటీఆర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## కామాఖ్య దేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

పరకాల సెప్టెంబర్ 8 (ప్రభాత వార్త)

అస్సాంలోని గౌహతిలో నీలాచల్ పర్వతంపై కొలువైన కామాఖ్య దేవి అమ్మవారిని పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆయన పుట్టినరోజు సందర్భంగా కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..తన పుట్టినరోజు శక్తిపీఠాలలో ఒకటైన, స్త్రీ శక్తి స్వరూపమైన కామాఖ్య వరదాయిని అమ్మవారిని కుటుంబ సమేతంగా



దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఆ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ధర్మారెడ్డి తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు

పరకాల సెప్టెంబర్ 8 (ప్రభాత వార్త)

)పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు పరకాల పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా లో సోమవారం ఘనంగా జరిగాయి. కార్యకర్తలు, అభిమానులు భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో కేక్ ఏర్పాటు చేయగా పరకాల మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర స్వామి



దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ లు దామెర మొగిలి, నాయకులు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి, శనిగరపు నవీన్, పంచగిరి శ్రీనివాస్, ఒడ్డే పల్లి మోహన్ కుమార్, నక్క చిరంజీవి, బొచ్చు బాబురావు, విక్రమ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి, మాజీ ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడెక్కిన అన్నదాతలు

పరకాల సెప్టెంబర్ 8 (ప్రభాత వార్త)

యూరియా కోసం పరకాలలో సోమవారం అన్నదాతలు ఆందోళనకు దిగారు. యూరియా బస్తాల కోసం వ్యవసాయ మార్కెట్ దగ్గర మూడు రోజులుగా రైతులు ఎదురు చూస్తున్నారు. అయినప్పటికీ యూరియా రాకపోవడంతో పరకాల హన్మకొండ ప్రధాన రహదారిపై రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు యూరియా రాకపోవడంతో రాస్తారోకో నిర్వహించామన్నారు. వెంటనే యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టమన్నారు.రైతులు తమ యొక్క పనులు వదిలి పెట్టుకొని రోజుల తరబడి యూరియా కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. ఇప్పటికే వరి పంటకు వేయవలసిన యూరియా వేయకపోవడం



వల్ల వరి పొలాలకు భారీగా నష్టం వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కేంద్రం నిర్వాహకులు తమను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఒకరిపై ఒకరు నెపం పెడుతూ తమకు యూరియాను ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఆందోళన కారణంగా రాకపోకల అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసులు రైతులకు నచ్చజెప్పడంతో పాటు యూరియా బస్తాలు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనాన్ని అందించాలి

పరకాల సెప్టెంబర్ 8 (ప్రభాత వార్త)

విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయన పరకాల డివిజన్ పరిధిలోని ఆత్మకూర్ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది స్టోర్ రూమ్, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలించడమే కాకుండా, విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించి విద్యపై ఆరా తీసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మంచి ప్రవర్తన కలిగి, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలతో భోజనాన్ని అందించాలని సూచించారు. గురుకులంలో 592 మంది విద్యార్థులకు గాను 52 గదులు అందుబాటులో ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు ఎంపిడిఓ దృష్టికి విద్యార్థులు తీసుకెళ్లారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఎంపిడిఓ వెంట పేరెంట్స్ కమిటీ సభ్యులు మేకల రవి, చిలువేరు చిరంజీవి, ఎల్ల భరత్కుమార్, జన్నారం శంకర్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్

పరకాల సెప్టెంబర్ 8 (ప్రభాత వార్త)

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రెండేళ్లుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, కాస్మోటిక్, డైట్ బిల్లులు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు చెప్పుకోవడానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కేటాయించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా తెలంగాణ విద్యాసంస్థలు అంటేనే గురుకులాలని చెప్పుకుంటున్న ప్రభుత్వం గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపడం లేదని అన్నారు.పరకాల పట్టణంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ ను నిర్మించాలన్నారు. అదేవిధంగా పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, ప్రభుత్వ కళాశాల అధ్యక్షుడు అజయ్, ఉపాధ్యక్షుడు సిద్ధు,విష్ణువర్ధన్, అరుణ్ పాల్గొన్నారు.

## ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ లో అవగాహన సదస్సు

ప్రభాతవార్త సుబేదారి:

ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వారు జయ నర్సింగ్ కాలేజీలో నర్సులకు ఉచిత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు డా. అజయ్, డా. మోనిక పాల్గొన్నారు.సదస్సులో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కాలేజీ ప్రిన్సిపాల్ ప్రియో బాల గారు, అసోసియేట్ ప్రిన్సిపాల్ సుధారాణి గారు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి గారు నర్సింగ్ విద్యార్థులకు ఫిజియోథెరపీ ప్రాధాన్యతను, ఆసుపత్రుల్లో దాని ఉపయోగాలను వివరించారు. నర్సింగ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకైన ఆసక్తి చూపి ప్రశ్నలు అడిగి సూచనలు స్వీకరించారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారం పొందిన పింగిళి కళాశాల అధ్యాపకులకు అభినందన సన్మానోత్సవం

ప్రభాత వార్త హనుమకొండ విద్యా విభాగం సెప్టెంబర్ 8 :

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ లు డా. ఎం .అరుణ, డా. ఎం. ప్రశాంతి లకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ వరించిన సందర్భంగా కళాశాలలో అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించ బడింది .స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, కళాశాల అధ్యాపకులైన డా.అరుణ, డా.ప్రశాంతి లకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం రావడం కళాశాలకు ఎంతో గర్వకారణమని, వారు ఇరువురు కళాశాలకు, విద్యా వ్యవస్థ కు చేసిన సేవలు సర్వదా ప్రశంసనీయమన్నారు. సన్మాన గ్రహీతలు డా. అరుణ, డా.ప్రశాంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము విద్యాభ్యాస దశనుండే చదువు పట్ల ఆసక్తి, క్రమశిక్షణ, ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యం తమను ముందుకు నడిపించా యని, ముఖ్యంగా తాము ఈ కళాశాలలో పనిచేస్తూ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారం పొందడం చాలా ఆనందాన్ని, సంతోషాన్ని కలిగించిందనీ, తమకు విద్యా బోధనలోనే సంతృప్తి కలిగిందనీ, రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారం రావడంలో సహకరించిన ప్రధానాచార్యులకు, బోధన, బోధనేతర సిబ్బందికి హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. జి.సుహాసిని, స్టాఫ్ క్లబ్ ప్రతినిధి డా. లకన్ సింగ్, స్టాఫ్ క్లబ్ సభ్యులు,వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు సన్మానగ్రహీతల నభినందిస్తూ మాట్లాడారు. కార్యక్రమంలోబోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు. తదనంతరం రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కార గ్రహీతలను శాలువ, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.

## ఆకట్టుకున్న జిల్లా స్థాయి టి.ఎల్.ఎం మేళా

(ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 8:

హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల అభ్యాస అనుభవాలను మెరుగుపరచడానికి జిల్లా విద్యాశాఖ మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన పేరుతో జిల్లా స్థాయి టీఎల్ఎం మేళానుస్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల, లష్కర్ బజార్ లో నిర్వహించింది.ఈ మేళాను హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి ప్రారంభించారు. అందుబాటులో ఉన్న అట్ట ముక్కలు, చార్టులు, దిన పత్రికలు, వేస్ట్ మెటీరియల్, థర్మోకోల్ షీట్లతో లో కాస్ట్ తో ఈ టి.ఎల్.ఎం సాధనాలను తయారు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డిఈఓ డి. వాసంతి మాట్లాడుతూ తరగతి గదిలో విద్యాబోధన చేస్తున్నప్పుడు టి.ఎల్.ఎం సామాగ్రి అత్యంత అవసరమన్నారు. రెడీమేడ్ గా తయారు చేసిన టి.ఎల్.ఎం కాకుండా ఉపాధ్యాయులు సొంతగా తయారుచేసిన టి.ఎల్.ఎం లను తరగతి గదిలో ఉపయోగిస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు..మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన హనుమకొండ జిల్లా స్థాయి టిఎల్ఎంల మేళా నుండి తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో మూడు, గణితంలో రెండు, ఈవీఎస్ లో ఒకటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. తెలుగు టిఎల్ఎంలో బహుళ కృత్యం కె.రమాదేవి, ఎంపీ పీఎస్ , పాలకుర్తి, దామర, ఇంగ్లీషులో మల్టీపర్పస్ గ్రిడ్ వి.శ్యామసుందర్,ఎంపీయుపిఎస్ తక్కళ్లపాడు, దామెర, మరియు మై ఇంగ్లీష్ వరల్డ్ బి.కవిత, ఎంపీ యుపిఎస్, వేటర్ ద్వార్ బందారు మన్మోహన్, ప్రభుత్వ బాలికల పాఠశాల,లష్కర్ బజార్ ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, సిఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి, హనుమకొండ ఎంఈఓ జి .నెహ్రూ నాయక్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి, న్యాయ నిర్ణేతల కమిటీ సభ్యులు వేణు ఆనంద్, మధుసూదన్ రెడ్డి, డైట్ రిటైర్డ్ లెక్చరర్లు ఎం. సోమయ్య, సి.హెచ్. కేశవరావు, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్లు జి. అశోక్ కుమార్, డాక్టర్ ఎల్. వెంకట రామిరెడ్డి, డా.నారాయణరెడ్డి, హరావళి, చంద్రశేఖర శర్మ, డాక్టర్ స్వర్ణలత మరియు 14 మండలాలనుండి 140 పాఠశాలల్లో పనిచేస్తున్న 140 మంది టీచర్లు పాల్గొన్నారు. చివరగా ఈ మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ డి.ఈ.ఓ వాసంతి ప్రశంస పత్రాలను బహుకరించారు.ఈ సందర్భంగా లష్కర్ బజార్ బాలికల పాఠశాల విద్యార్థినులు చేసిన నృత్యాలు ఉపాధ్యాయులను ఆకర్షించాయి.

# ఎల్కతుర్తిలో యూరియా కోసం మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

**మోదీ ప్రభుత్వంతెలంగాణ రైతాంగ పై చిన్నచూపు పై రైతులు కన్నెర్ర**

**బిజెపి ప్రభుత్వములో ప్రజావ్యతిరేక పాలన నడుస్తుంది**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనా రెడ్డి**

ప్రభాత వార్త ఎల్కతుర్తి



ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిజెపి ప్రభుత్వంపై ప్రజలు రైతులు మండి పడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీప్రజా వ్యతిరే పాలన చేస్తుందని రైతులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన చేస్తుందని తెలంగాణ రైతాంగాన్ని చిన్న చూపు చూస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఈ సందర్భంగా అన్నారు రాష్ట్రానికి 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా కేవలం ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే దిగుమతి చేసిందని తెలంగాణ రైతాంగాన్ని బిజెపి ప్రభుత్వం వ్యతిరేక పాలన చేస్తుందని అన్నారు రాష్ట్రంలో బండి సంజయ్ కిషన్ రెడ్డి మొదలగువారు బిజెపి ప్రభుత్వంలో మంత్రులుగా ఉండి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఏడాదికి సరిపడే యూరియా ఉన్నప్పటికీ కానీ యూరియా ఉత్పత్తిని కేంద్రం తగ్గించిందని విదేశాల నుంచి కూడా దిగుమల ను తగ్గించి దీని కారణం కేవలం గుజరాత్ లో మాత్రం నానో ఉత్పత్తి అవుతున్న క్రమములో రైతులను వారి వైపు బలవంతంగా మళ్ళీంచ్చే ప్రయత్నం చేస్తుందని అందుకుగాను నానో ఉత్పత్తి గుజరాత్ ప్రభుత్వం ది కాగా కృత్రిమంగా యూరియా కొరతను కేంద్ర ప్రభుత్వము సృష్టిస్తుందని అన్నారు సొంత రాష్ట్రంలో పోషిస్తున్న గుజరాత్ రాష్ట్రాన్ని లాభాలు తెప్పించిందికు నానో యూ రియను తెలంగాణ రైతులకు అంటూ బెట్టడడం పై రైతులు కన్నెర్ర చెస్తున్నారని అన్నారు .బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రజలపై రైతులపై కొత్త కొత్త చట్టాలు తీసుకువచ్చి విద్య ఉపాధి రాజకీయాలలో. ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి తెలంగాణ రైతుల మీద దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు రాబోయే రోజుల్లో ప్రజలు రైతులు బిజెపి ప్రభుత్వాన్ని ద్ముగాలో తొక్కుతుంద ని ఈ సందర్భంగా అన్నారు ఈ క్రమములో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులుఇంద్రసేనా రెడ్డి తోపాటు ఏఎంసీ చైర్మన్ సంతాజి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గోలిరాజేశ్వరరావుఅంబాల.శ్రీకాంత్ డైరెక్టర్ ముప్పు మహేందర్. ఏఎంసి డైరెక్టర్ రాజన్న గౌడ్ మంతుర్తీ రాజయ్య పుల్లూరు శ్రీధర్ రావు శ్నీల ఆనీల్ డాక్టర్ రమేష్ బాబు రామ్ సింగ్ గొరై ఆధాం కడారి సుధీర్ .కోదటి ప్రభాకర్ రావు కె రాజేందర్. రవీందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..కాంగ్రెస్ నాయకులు అరెస్టు..స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతోపాటునాయకులను అరెస్టు చేసి తరువాత స్వంత పూచికపై విడుదల చేశారు...




## భక్తజన కమిటీ ఎన్నిక.. అధ్యక్షులుగా గొడిశాల శ్రీకాంత్ గౌడ్

ప్రభాత వార్త ఎల్కతుర్తి



ఎల్కతుర్తి మండలంలో భక్తి శ్రద్ధలతో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భక్తజన కమిటీ సోమవారం నూతన అధ్యక్షునిగా గొడిశాల శ్రీకాంత్ గౌడ్ ఎన్నిక కాగఉపాధ్యక్షుడు కొమ్మిడి శ్రావణ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొజ్జ నవీన్ కోశాధికారి గోలి అఖిల్,గుడి ఇంచార్జి ఉదయ్ ఇంచార్జిగా గోడిశా ల సాయి చరణ్ గౌడ్ లను భక్తులు ఎన్నుకున్నారు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన భక్తులుగ్రామస్తులు..ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తూ, భక్తులు నిరంతరం శాంతియుత వాతావరణంలో అమ్మవారి నవరాత్రి వేడుకల్లో పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గొడిశాల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ భక్తులందరి సహకారంతో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను మరింత వైభవంగా జరుపుతామని తెలిపారు సమాజంలో ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణ మా ప్రధాన కర్తవ్యం అని పేర్కొన్నారు.

## ప్రధానిమోడీ దిష్టిబొమ్మ దగ్ధం తెలంగాణ రైతంగాన్ని మోసం చేస్తున్న కేంద్రం

భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

ముల్కనూర్ లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. సోమవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని మోడీదిష్టిబొమ్మ దగ్ధం చేసిన అనంతరం మాజీ ఉపసర్పంచ్ కొలుగురి రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతంగానికి యూరియా పంపిణీచేయడంలో కేంద్ర మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం లోని రాష్ట్ర రైతులకు కేంద్రమే యూరియా అందజేస్తుందని ఏ రాష్ట్ర ప్రభుత్వానికి ఆస్కారం లేదని అన్నారు. గత సంవత్సరం మండల పరిధిలోని 19000 ఎకరాలకు 17 వేల మెట్రిక్ టన్ల యూరియా పంపిణీ చేయడం జరిగిందని, కానీ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కై నానో యూరియాను రైతులు వినియోగించే విధంగా ఇప్పటివరకు మండలంకు యూరియా తగ్గించి 950 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉంది కనీసం 8 మెట్రిక్ టన్నుల యూరియాను తీసుకురాలేని అసమర్ధ ఎంపీలని ఎద్దేవా చేశారు. కేంద్రానికి బుద్ధి చెప్పాలని తెలంగాణ రైతు సంఘాన్ని ఆదుకోవడానికి రోడ్డుపై బైఠాయించి రాస్తరోక చేశామని అన్నారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి తెలంగాణ రైతాంగానికి సరిపడా యూరియా విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊస కోయిల ప్రకాష్, ఆదరి రవి, పిడిశెట్టి కనకయ్య, గజ్జల రమేష్,, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్, పోగుల శ్రీకాంత్ నరేందర్ గౌడ్, గుడి కందుల రాజు, మాజీ సర్పంచ్ సంపత్, కిషోర్, శ్రావణ్, మీసం మహేష్, పూదరి రవి, తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## మండల గౌడ సంఘం అధ్యక్షులుగా బుర్ర సమ్మయ్య

భీమదేవరపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



భీమదేవరపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులుగా బుర్ర సమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం రోజున భీమదేవరపల్లి ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో జిల్లా కార్యవర్గ అధ్యక్షుల ప్రధాన కార్యదర్శిగా ఆధ్వర్యంలో మండల గౌడ సంఘం అధ్యక్షులుగా బుర్ర సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల కుమార్ స్వామి గౌడ్ తో పాటు కార్యవర్గ సభ్యులు గౌరవాధ్యక్షులు ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. మండల పలువురు నాయకులు అభినందనలు తెలిపారు

## రైతన్న మేలుకో ఆరోగ్యాన్ని కాపాడుకో

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండలం గోపాలపూర్ గ్రామంలో ఉత్తమ పత్తి యాజమాన్య పథకం ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ నిధి సహకారంతో నవ క్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది బీసీఐ మాస్టారు ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడుతూ జూబీవీ,బిబీళీ లో నిషేధించిన అత్యంత విషపూరితమైన పురుగుమందులు మనుషుల ఆరోగ్యానికి పర్యావరణానికి అత్యధిక హాని కలిగిస్తాయని మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో క్యాన్సర్ కారక జన్యుపరమైన హార్మోనుల్ల పైన ప్రభావం కలిగిస్తాయని భావితరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయని, రైతులు అర్థం చేసుకొని వాటిని పూర్తిగా మానివేయాలని చెప్పడం జరిగింది. పర్యావరణంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు. జలచరాలు మరియు జంతువులకు ముప్పు వాటిల్లుతుంది అని రైతులకు తెలపడం జరిగింది. పురుగు మందులు వాడే సమయంలో రైతులు తప్పనిసరిగా (పి.పి.ఈ)మాస్క్, గ్లౌజ్, ఆప్రాన్, షూస్, కళ్లద్దాలు ధరించాలని తెలపడం జరిగింది. అనంతరం గ్రామ రైతులతో కలిసి ర్యాలీ చేస్తూ "రైతన్న మేలుకోఆరోగ్యాన్ని కాపాడుకో"."రసాయనాలు వద్దు సేంద్రియలు ముద్దు"అంటూ నినాదాలు పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో బిసిఐ సిబ్బంది రావుల లత. మోనిక ఎస్. ఆర్ వ్యవసాయం విద్యార్థులు మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



## ఎరువుల విక్రయాల్లో రద్దీ తగ్గించి పంపిణీ చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లాలో అదనంగా 16 ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు**

**-ఎరువుల విక్రయ కేంద్రాలకు ఈపాస్ యంత్రాలను పంపిణీ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రైతులకు ఎరువుల విక్రయాల్లో రద్దీ తగ్గించి సౌకర్యవంతమైన విధంగా పంపిణీ చేయడానికి అదనంగా 16 ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారుసోమవారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ శాఖ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనంగా ఏర్పాటు చేయనున్న 16 ఎరువుల విక్రయ కేంద్రాలకు ఈపాస్ యంత్రాలను పంపిణీ చేశారు. రైతులు సమయానికి ఎరువులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామ పేర్కొన్నారు. రైతులు రద్దీ తగ్గించేందుకు అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అదనపు ఎరువుల విక్రయ కేంద్రాలు సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడ తాయని ఆయన తెలిపారు. రైతు అవసరాలు తీర్చడం మన అందరి బాధ్యతని, ఎరువుల సరఫరా సమయానికి జరిగేలా వ్యవసాయ, సహకార శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న తుది ఓటర్ల జాబితా

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుదిఓటరు జాబితాను ఈనెల 10న వెలువరించడం జరుగుతుందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ మాధురిషాతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో సోమవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికలసంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే అన్ని మండలాల్లో గ్రామ పంచాయతీల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్‌కేంద్రాల జాబితాను ప్రచురించడం జరిగిందన్నారు. అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండలస్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. డిప్యూటీ సీఈఓ సరిత,వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం



కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి 55దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందించిన దరఖాస్తులన్నిటిని సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ గ్రీవెన్స్ డేలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపిరామ్, వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేషెంట్‌లు ఫిజియోథెరపీని వినియోగించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :*

పేషెంట్లు ఫిజియోథెరపీని వినియోగించుకోవాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కావాల్సిన వైద్యసౌకర్యాలను దరిచేర్చాలని గొప్ప ఉద్దేశంతో వైద్యసౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య



శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డా. కె. మల్లికార్జున్ రావు తోకలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనేక రకాల వ్యాధులనుండి త్వరగా కోలుకోవడంలో ఫిజియోథెరపీ ఎంతో పనిచేస్తుందన్నారు. ప్రజలు తప్పనిసరిగా ఫిజియోథెరపిస్టుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు చురుకుగా, ఆరోగ్యంగా, స్వతంత్రంగా జీవించేందుకు ఫిజియోథెరపిస్టులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎ. మధుకర్ యాదవ్, (ఆర్ఎంఓ) జనగాం జీజీహెచ్, ఫిజియోథెరపీ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్లస్టర్ వారీగా జీపీవోలు విధుల్లోకి హాజరు

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :

గ్రామపరిపాలన అధికారుల కేటాయింపు పూర్తి పారదర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామపరిపాలన అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టి రాత పరీక్ష నిర్వహించి అర్హులైన వారికీ ఈ నెల 5వ తేదీన సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలను అందచేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లా కు సంబందించిన 129మందికి క్లస్టర్ వారీగా మండలాలకి కేటాయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కాగా, వీరందరు ఈరోజు నుండి విధుల్లోకి చేరినట్లు తెలిపారు.



## అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ర్యాలీ

*జనగామ టౌన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :*

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాకేంద్రంలో పలు కార్యక్రమాలు




నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ధర్మకంచలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ చదువురాని వారికి అందరికి చదువు వచ్చేలా చెయ్యాలని, అందులో పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యం ఉండాలన్నారు. చదువుమధ్యలో మానివేసిన వారు ఓపెన్‌స్కూల్ ద్వారా 10వ తరగతిలో చేరాలని, పదవ తరగతి తరవాత చదువు మానేసిన వారు ఇంటర్‌లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల విద్యాశాఖాధికారి శంకర్‌రెడ్డి, ధర్మకంచ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, వయోజన విద్య లైజన్ అధికారి విజయ్‌కుమార్, శంకర్ రావు, సీఎంఓ వేముల నాగరాజు, మెప్మా ఆర్‌పీలు, సీఎంఓ, టీఎంసీ లు పాఠశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## అరుదైన ఘనత సాధించిన ఉపాధ్యాయుడు బండ కృష్ణ

*జనగామ రూరల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలోని పసరమడ్ల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన



ఉపాధ్యాయుడు బండకృష్ణ అరుదైన ఘనతను సాధించారు. సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సీసీఆర్‌టీ) మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఢిల్లీ వారు నిర్వహిస్తున్న (నేషనల్ ఎడ్యూకేషన్ పాలసీ - ఎన్ఈపి-2020) ఒరియంటేషన్కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. కాగా, జనగామ జిల్లాలోని పసరమడ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘీకశాస్త్రం బోధించే బండ కృష్ణ ఎంపిక చేశారు. ఈసందర్భంగా ఈ నెల8 నుంచి 27వ తేదీ వరకు 21రోజుల పాటు హైదరాబాద్‌లోని సీసీఆర్‌టిలో శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు.

## బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :*

బిజెపి ప్రభుత్వంలోని దేశాభివృద్ధి అని బిజెవైఎంరాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ యాదవ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో సంపర్క్ అభియాన్ యోజన ఇంటింటికీ బిజెపి కార్యక్రమాన్ని బచ్చన్నపేట మండలకేంద్రంలో ఇంటింటికి తిరిగి నరేంద్రమోడీ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ పేదల ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని, ప్రతీపథకం పేదప్రజలకు అందే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదల కోసం జీఎస్టీని తగ్గించడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రతీ గ్రామంలో బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకాన్ని గడపగడపన తెలియజేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, మండల ఉపాధ్యక్షులు చక్రపాణి, జిల్లా నాయకులు బేజాడి సిద్ధులు, చంద్రమౌళి, మండల సీనియర్ నాయకులు కురెళ్ళ వెంకట్ రెడ్డి, రాము, బాలరాజు మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌గా వెంకట్‌రెడ్డి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :*

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌గా జి. వెంకట్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గురు ప్రీత్‌సింగ్ బదిలీ కాగా, వారిస్థానంలో తెలంగాణ గ్రామీణ



బ్యాంక్ పరకాల బ్రాంచ్‌లో ఫీల్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన బి. వెంకట్ రెడ్డి పధోన్నతిపై బచ్చన్నపేట తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా నియమితులై బాధ్యతలు చేపట్టారు.

– టీజీబీ వందశాతం ప్రభుత్వరంగ బ్యాంకు..:

తెలంగాణ గ్రామీణ బ్యాంకు వందశాతం ప్రభుత్వరంగ బ్యాంకు అని బ్యాంక్ మేనేజర్ జి. వెంకట్ రెడ్డి తెలిపారు. బచ్చన్నపేట తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్వయం సేవక సంఘాల మహిళలు, ఖాతాదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ బ్యాంకులో 50శాతం కేంద్ర ప్రభుత్వం, 15శాతం రాష్ట్ర ప్రభుత్వం, 35శాతం ఎస్బీఐ వాటా ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న బ్యాంకులతో పోలిస్తే తెలంగాణ గ్రామీణ బ్యాంకు దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. డ్వాక్రా మహిళలలకు ఎక్కువగా రుణాలు అందించే బ్యాంకుగా నిలిచామన్నారు. మహిళలు తాము పొందిన రుణాలతో ఆర్థికంగా ఎదిగేలా వ్యాపారాలు చేసుకుని బలోపేతం కావాలని సూచించారు. సకాలంలో తిరిగి చెల్లించే సంఘాలకు రూ. 2కోట్ల వరకు రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిసిలు నర్సింహులు, విజయలక్ష్మి, తిరుమల, సదానంద, వివిధ గ్రామాల వివోఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తిచేసుకున్న సర్వేయర్లకు మరోసారి పరీక్షకు అవకాశం

*జనగామ టౌన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :*

సర్వేయర్‌గా శిక్షణపొంది అర్హత సాధించని వారికి మరొకసారి అవకాశం కల్పించినట్లు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు మన్యంకొండ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు మాట్లాడుతూ శిక్షణ పొందిన సర్వేయర్లకు మరొకసారి అవకాశం కల్పించేందుకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్వేయర్ పరీక్షలో పాల్గొనే అభ్యర్థులు సప్లమెంటరీ ఎగ్జామ్ కొరకు మీసేవ లో 500రూపాయలు చాలానా కట్టాలని, చివరి తేదీగా ఈ నెల 10వ తేదీన పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అక్షరాస్యతపై అవగాహన ర్యాలీ

*తరిగొప్పుల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :*

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంలో భాగంగా మండల విద్యాధికారిణి నెల్లూట్ల జానకి ఆధ్వర్యంలో అక్షరాస్యత ప్రాముఖ్యతపై తరిగొప్పుల మండలకేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అక్షరాస్యతపై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనాలు, నినాదాలు తయారు చేయడంవంటి పాఠశాల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జానకి మాట్లాడుతూ అక్షరాస్యతవల్ల చదవడం, రాయడంతోపాటు, సామాజిక ఆర్థిక పురోగతి సాదించవచ్చని, ప్రజలు మెరుగైన ఆరోగ్యం, పేదరికాన్ని పారద్రోల వచ్చని అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నర్సంపేటలో ఘనంగా జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబీ

**-మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా జులూస్(ర్యాలీ)**

నర్సంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త




నర్సంపేట పట్టణంలో సోమవారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా జామా మస్జిద్ కమిటీ, జమాతే బహార్ దర్గా కమిటీ, తాజ్ ఖుర్షీదియా యూత్ కమిటీ, అల్ మదీనా యూత్ కమిటీ ఆధ్వర్యంలో జులూస్(ర్యాలీ) నిర్వహించారు. ఈ జులూస్ మల్లంపల్లి రోడ్డు వద్ద గల జమాతే బహార్ దర్గా ప్రాంగణం నుండి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్, జామే మసీద్, వరంగల్ క్రాస్ రోడ్ వద్ద చేరి తిరిగి జమాతే బాహర్ దర్గా ప్రాంగణం వద్ద ముగిసింది. జులూస్ లో ముస్లిం పెద్దలు, పిల్లలు చేతుల్లో జెండాలు పట్టుకొని మహమ్మద్ ప్రవక్త గారి యొక్క నినాదాలు చేస్తూ, నాత్ చదువుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పండ్లుఫలాలు, పానీయాలు, జూసులు పంచిపెట్టారు. దర్గా ప్రాంగణం వద్ద ఫాతిహా, సలాం, దువా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం చేశారు. మహమ్మద్ ప్రవక్త బోధించినటువంటి ప్రేమ, పరస్పర సహాయం, శాంతి తమ జీవితంలో అలవర్చుకొని జీవించాలని మత పెద్దలు బోధించారు. జామా మజీద్ కమిటీ అధ్యక్షులు మీర్జా మసూద్ అలీ బేగ్ , కార్యదర్శి షేక్ యాకుబ్, మత పెద్దలు మోలానా షాహిద్ రజా, జమాతే బహార్ దర్గా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అహ్మద్, ఖలీల్, రషీద్, బుడెన్, పాషా, ముర్షద్, గని, ఖాసిం, జాహీద్, మహబూబ్, అఖిల్, ఖాదర్ ముస్తఫా, సోను, మున్ను, ఇమ్రాన్, అయాన్, అంకుష్, తాజ్, రఫీక్, గులాబ్, జమీల్, జలీల్, అన్వర్, రియాజ్, ఆఫ్రోజ్ ,గౌస్, మదర్సా రయాన్, మదర్సా మహబూబియా పిల్లలు, అన్ని కమిటీల కోఆర్డినేటర్ మహమ్మద్ రియాజుద్దీన్ పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు అత్యధిక స్థానాల్లో గెలుపొందాలి

నర్సంపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక స్థానాల్లో పోటీ చేసి విజయ దుందుభి మోగించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి ముదిరాజ్ అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ డివిజన్ స్థాయి సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు జినుకల కొమ్మాలు ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించగాఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలలో పని చేస్తున్న ముదిరాజులు సర్పంచ్ లుగా, ఎంపిటిసి, జడ్పిటిసి టికెట్ లు తెచ్చుకొని పోటీ చేసే అభ్యర్థులకు రాజకీయాలకు అతీతంగా కలిసి కట్టుగా పని చేసి వారి విజయం కోసం ముదిరాజులు ఐకమత్యంగా ఉండి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజకుమార్ ముదిరాజ్, జిల్లా నాయకులు గోనెల నరహరి ముదిరాజ్, డివిజన్ నాయకులు కీసరి వెంకటేశ్వర్ ముదిరాజ్, నర్సంపేట మండల నూనె నర్సయ్య ముదిరాజ్, ఈర్ల నర్సింహరాములు ముదిరాజ్, దుగ్గొండి అధ్యక్షులు పల్లె రమేష్ ముదిరాజ్, నల్లబెల్లి అధ్యక్షులు దామ సాంబయ్య ముదిరాజ్, ఖానాపురం అధ్యక్షుడు అన్నెబోయిన లింగన్న ముదిరాజ్, నర్సంపేట పట్టణ నాయకులు నాయిని వేణుచంద్ ముదిరాజ్, మోటం రవికుమార్ ముదిరాజ్, బొల్లా స్వామి ముదిరాజ్, నూనె వెంకన్న ముదిరాజ్, అల్లే రాజు ముదిరాజ్, చింతల రమేష్ ముదిరాజ్, నూనె మల్లయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో అక్షరాస్యత ర్యాలీ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం అక్షరాస్యత ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు ప్రధాన రహదారిపై బ్యానర్లు ఫ్లెక్సీలతో ర్యాలీ కొనసాగించారు. నిరక్షరాస్యత నిర్మూలించాలన్నారు. నేటి రోజుల్లో అక్షరజ్ఞానం ఎంతో తోడ్పడుతుందాన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇంచార్జి హెచ్ఎం వేముల కిషోర్, ప్రైమరి స్కూల్ హెచ్ఎం ఈదునూరి రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## మండల పరిషత్‌లో రాజకీయ నాయకులతో సమావేశం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



చెన్నారావుపేట, మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎంపిటిసి, జడ్పిటిసి గ్రామపంచాయతీల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడివో శ్రీవాణి అన్ని రాజకీయ నాయకులతో సమీక్ష నిర్వహించారు. బూత్‌ల వారిగా ఓటర్ లిస్టు ఎన్నికల నిర్వాహణ వంటి పలు అంశాలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా విజయవంతం అయ్యేలా సహకరించాలని ఎంపిడివో సూచించారు. గతంలో మాదిరిగానే ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల బాధ్యులు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చక పోతే రైతు ఉద్యమాలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



ప్రస్తుతం నెలకొన్న యూరియా కొరతను ప్రభుత్వం తీర్చాలని లేని పక్షంలో రైతు ఉద్యమాలు చేపట్టాల్సి ఉంటుందని సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి అడ్డురి రాజు అన్నారు. ఈ మేరకు సోమవారం రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులకు ప్రభుత్వానికి సమన్వయం లోపించిందన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు ముందే తెచ్చి ఉంటే ఇబ్బందులు ఉండేవి కాదన్నారు. ప్రతి చోట రైతులు యూరియా కోసం పగలు, రాత్రి అనే తేడా లేకుండా క్యూలైన్లో ఉండి పడరాని పాట్లు పడుతున్నారన్నారు. దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు కత్తుల కొమురయ్య, సింగనబోయిన కట్టయ్య, జవహర్‌లాల్, రంజిత్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



మండంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం ఉచితంగా వాటర్ బాటిల్స్‌ను అందించారు. పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల ఉపాధ్యాయుడు జగన్మోహన్, మిత్రుడు వంగేటి రక్షిత్ సహకారంతో 3500 రూ. విలువ కలిగిన బాటిల్స్‌ను విద్యార్థులకు అందించారు. అలాగే మరో ఉపాధ్యాయురాలు పద్మ విద్యార్థులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో పాఠశాల హెచ్ఎం బైరి సరళ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి విద్యార్థినికి జిల్లాలో ప్రథమ బహుమతి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లాలో ప్రథమ బహుమతి వచ్చినట్లు పాఠశాలహెచ్ఎం జయ తెలిపారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్‌లోని శంబునిపేట పాఠశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో 9తరగతి విద్యార్థిని ఆకుల సాత్విక ఉపన్యాస పోటీల్లో ప్రథమ స్థానం, పదో తరగతి విద్యార్థిని కల్లెపు హరిప్రియ ద్వితీయ స్థానం పొందారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందుకోవడం జరిగిందన్నారు. కాగా గైడ్ ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీరావు, గజవెల్లి సుందర్‌ల పర్యవేక్షణలో విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారన్నారు. కాగా జిల్లా స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు గెలుపొందడం ఎంతో గర్వకారణమని ఇందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

## పలువురిని మోసగించిన మహిళ అరెస్టు

నర్సంపేట, సెప్టెంబర్ 8,ప్రభాతవార్త

పట్టణానికి చెందిన గుజ్జ సుజాత అనే మహిళను అరెస్ట్ చేసి కోర్డులో హాజరు పరిచినట్లు సీఐ రఘుపతి రెడ్డి తెలిపారు. గుజ్జ సుజాత పట్టణంలో పలువురికి అధిక వడ్డీకి అప్పుగా డబ్బులు ఇస్తూ వారి నుండి భూములు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నదని తెలిపారు. సుజాతతో ఇబ్బంది పడ్డ పలువురు ఆమెపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇన్ని రోజులు ఆమె తప్పించుకొని తిరుగుతుందన్నారు. సోమవారం అరెస్ట్ చేసి కోర్డులో హాజరుపరిచినట్లు తెలిపారు.

# అయ్యో అవ్వ.....అందరూ ఉన్న అనాధగా మారిన కొమురమ్మ

**బాలయ్య పల్లిలో దీనస్థితిలో వృద్ధురాలు**
**కాళ్లు విరిగి మంచంలోనే మలమూత్రాలు విసర్జన**
**20 గుంటల భూమిని కబ్జా చేసిన మేనల్లుడు**
**భూమిని ఇప్పించి వైద్యం చేయించాలని కోరుతున్న గ్రామస్తులు**





రేగొండ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :
ఊరినిండా చుట్టాలే...అందరూ అయిన వాళ్లే అయినా అనాథగా మారింది ఆ అవ్వ.. పూరి గుడిసెలో బువ్వ లేక బుగ్గి లేక ఆదుకునే వారు లేక అనేక అవస్థలు పడుతూ మంచానికే అతుక్కుపోయింది ఆ వృద్ధురాలు. మానవత్వం మరిచిన మేనల్లుడు ఆదుకునేది పోయి ఆ అవ్వకు చెందిన భూమిని కబ్జా చేశాడు. ఆ ఊరు అంతా ఆమెకు బంధువులే అయినా మానవత్వం మరిచి మలమూత్రాలు కడిగే వారు లేక కంపు కొడుతున్న దీనస్థితిలో ఉంది వృద్ధురాలు. వివరాల్లోకి వెళితే గోరి కొత్తపల్లి మండలంలోని బాలయ్య పల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన కొమురమ్మ కు ఆరుగురు అన్నదమ్ములు. ఆమె తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి చేసినప్పటికీ కొన్నేళ్లకే భర్త చనిపోవడంతో బాలయ్య పల్లి లోనే తల్లిదండ్రుల ఇంటి వద్ద ఉంటూ జీవనం కొనసాగిస్తూ వచ్చింది. తల్లిదండ్రులు తనకిచ్చిన 20 గుంటల భూమిని కాపాడుకుంటూ జీవించింది. గత కొంతకాలం నుండి అన్నదమ్ములు ఒక్కొక్కరు ఒక్కొక్క సంవత్సరం కౌలుకు చేస్తూ ఆమెకు బియ్యం అందించారు. మూడు సంవత్సరాల నుండి చిన్న తమ్ముడు అయినా రాజయ్య కొడుకు బిక్షపతి తనకున్న 20 గుంటల భూమిని కబ్జా చేసి పట్టా చేయించుకున్నాడని గ్రామస్తులు తెలిపారు. గత కొంతకాలం నుండి కొమురమ్మ వృద్ధురాలు కావడం ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇంటికే పరిమితమైంది. తన దగ్గర ఉన్న బంగారం అమ్మి మిగతా అన్నదమ్ములు, గ్రామస్తులు వైద్య చికిత్సలు చేయించారు. కొమరమ్మ 20 గుంటల భూమిని తనకి ఇవ్వాలని అది అమ్ముకొని తన ఆరోగ్యం బాగు చేయించుకుంటుంది అనే గ్రామస్తులు ఎన్నిసార్లు బిక్షపతిని పిలిపించిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు. పోలీస్ స్టేషన్ వరకు విషయం వెళ్లిన న్యాయం జరగడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 20 గుంటల భూమిని తన మేనల్లుడు కాజేయడంతో మంచానపడ్డ వృద్ధురాలు కొమురమ్మను మిగతా అన్నదమ్ములు కూడా పట్టించుకోకపోవడంతో తీవ్ర దీనస్థితిలోకి వెళ్ళింది. ఈ మధ్యకాలంలోనే మంచం దిగుతుండగా కిందపడి రెండు కాళ్లు విరిగిపోయాయి. కనీసం వైద్య చికిత్సలు చేయించే నాథుడే లేక మంచంలోనే మలమూత్రాలు విసర్జిస్తుంది. ఆమె చుట్టూ ఈగలు దోమలు చేరి కంపు వాసన కొడుతుంది. మానవత్వం మరిచి తన మేనత్త అని చూడకుండా ఇంత కఠినంగా వ్యవహరిస్తున్న బిక్షపతి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ అటు గ్రామస్తులు గాని, ఆమె బంధువులు గాని పట్టించుకోని కనీసం ఆమె బాగోగులు చూసుకోవాలని, వైద్య చికిత్సలు అందించాలని పలువురు కోరుతున్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

మహాముత్తారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త
మహాముత్తారం మండలకేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో సోమవారం గౌడ కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్ర గ్రహణం సందర్భంగా గుడిని శుద్ధి చేసి అమ్మవారికి వస్త్రం, పూలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి



భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం లింగయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు తాటి బాపు గౌడ్, గౌడ కులస్తులు ముక్కెర రాజమల్లు గౌడ్, తాళ్లపెల్లి సుధాకర్ గౌడ్, వేముల మధూకర్ గౌడ్, సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మార్గదర్శి ఉపాధ్యాయుడు

**బ్రహ్మకైనా, అతడి తండ్రి కైనా గురువు అవసరం**
**తల్లితండ్రుల తర్వాత ప్రధాన పాత్ర గురువుదే**
**ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమాలు**
**తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓలు**




చిట్యాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :
విద్యార్థులతో పాటు, సమాజానికి దారి చూపే దిక్సూచి లాంటివారే ఉపాధ్యాయులు అని తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపీడీవో జయశ్రీ, ఎంఈఓ కోడెపాక రఘుపతి లు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంఈఓ కోడెపాక రఘుపతి ఆధ్వర్యంలో మండలంలో ఉత్తమ సేవలు అందించిన 15 మంది ఉపాధ్యాయులకు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి ఘనంగా సన్మానం చేశారు. తోలుతా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపీడీవో జయశ్రీ లు హాజరై మాట్లాడారు. గురువు లేని విద్య నిరర్థకదాయమని అన్నారు. బ్రహ్మ కైనా, అతని యబ్బ కైన గురువు లేనిది జ్ఞాన సముపార్జన జరగదని వేమన బోధించినట్లు చెప్పారు. తరగతి గదిలోనే, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడం జరుగుతుందని స్పష్టం చేశారు. గురువును మించిన దైవం ఈ లోకంలో లేదని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో ఉత్తమ సేవలు అందించి, గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే శక్తి కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని చెప్పారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం మంచి పరిణామమని పునరుద్ఘాటించారు. ఉత్తమ ఉపాధ్యాయులు ఉత్తమ సేవలు అందించడం వల్లే నేడు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ సేవలు అందించి, మండల స్థాయిలో గుర్తింపు పొందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేరువేరుగా మెమొంటోలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఝాన్సీ రాణి, గిరగాని కృష్ణ, వాసంతి, పాముకుంట్ల తిరుపతయ్య, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత లింగయ్య, పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్, జిల్లా అవార్డు గ్రహీత సుధాకర్, ఎమ్మార్సీ కి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పంట చేనులోకి చేరిన అభిమానం

రేగొండ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :



ఎవరి ఇష్టాలు వారికి ఉంటాయి, ఒక్కొక్కరు ఒక్కొక్కరిపై ఏదో ఒక సందర్భంలో అభిమానం చాటుతుంటారు. కొందరు రాజకీయ పార్టీల నాయకులపై అభిమానం చాటుకుంటే మరికొందరు సినిమా హీరోలపై అభిమానం చాటుకుంటారు. గోరి కొత్తపల్లి మండలంలోని చిన్నకోడపాక శివారులో ఓ రైతు తన పంట చేనులో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పై ఉన్న అభిమానంతో పెద్ద కటౌట్ ను ఏర్పాటు చేసుకున్నాడు. అటుగా వెళ్లే రైతులు, ప్రయాణికులు అభిమానం పంట చేన్లోకి వచ్చిందని అనుకుంటున్నారు.

# యూరియా కోసం చెప్పుల క్యూ లైన్

**450 బస్తాల కోసం 2000 మంది రైతులు క్యూ లైన్**
**పట్టించుకోని అధికారులు**

రేగొండ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :
తెల్ల తెల్లవారకముందే యూరియా కోసం రైతులు పిఎసిఎస్ ముందు చెప్పులతో క్యూలైన్ కట్టారు. అధికారులు వచ్చేవరకు సుమారు కిలోమీటర్ చెప్పులతో క్యూలైన్ కట్టడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం ఎదుట సోమవారం రైతులు చెప్పులతో క్యూ లైన్ ఏర్పాటు చేసుకున్నారు. కాగా మొత్తం 450 యూరియా బస్తాల కోసం రెండు వేల మంది రైతులు క్యూ లైన్ లో నిలబడి నిరీక్షణ చేశారు. చివరికి బస్తాలు రాకపోవడంతో ఆందోళన చేపడానికి సిద్ధమయ్యారు. తెల్లవారి ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల దాకా పిఎసిఎస్ ఎదుట రైతులు యూరియా బస్తాల కోసం నిరీక్షణ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా యూరియా బస్తాల కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సిన అవసరం వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక యూరియా బస్తాకు మరో ఫర్టిలైజర్ లింకుఉమ్మడి మండలంలోని కొన్ని ఫర్టిలైజర్ షాపుల్లో ఒక యూరియా బస్తాకు కొన్ని ఫర్టిలైజర్స్ లింకు పెడుతూ రైతులకు వంటగడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఓ ఫర్టిలైజర్ యజమాని యూరియా బస్తాకు ఒక గుళికల బస్తా అంటగడుతూ రైతులకు అమ్ముకున్నాడని రైతులు ఆరోపణ వ్యక్తం చేశారు. రూపాయలు 285 అమ్మవలసిన యూరియా బస్తాను 350కు విక్రయించాడని ఆరోపణ వ్యక్తం అవుతున్నాయి. మండలంలోని మడతపల్లి గ్రామంలో ఓ ఆగ్రో యజమాని అధిక ధరకు యూరియా బస్తాలను విక్రయిస్తున్నాడని ఆరోపణలు ఉన్నప్పటికీ వ్యవసాయ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతులకు అడ్డగోలుగా ఎక్కువ ధరలకు పురుగుల అభిమానులను విక్రయిస్తున్న, గుంటూరు, పొన్ను స్వామి మందులను అమ్ముతున్న పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి రేగొండ, గోరుకొత్తపల్లి మండలాల వ్యవసాయ అధికారులు పట్టిలే షాపుల యజమానులకు వత్తాసు పలుకుతూ రైతులను ఇబ్బందులు ఎక్కువ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గుర్తింపు లేని మందులను అమ్ముతున్న ఫర్టిలైజర్స్ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు



# వాహనదారునిపై ప్రైవేట్ పిల్లల ఆసుపత్రి డాక్టర్ దౌర్జన్యం

**-కారుతో మధుకర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన వైనం**

**-ఇదేంటని అడిగినందుకు చితకబాదిన డాక్టర్, సిబ్బంది**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మున్సిపాలిటి కేంద్రంలోని మార్వాడి బజార్‌లో గుండా మధుకర్‌ను ప్రైవేట్ పిల్లల ఆసుపత్రి వైద్యుడు కారుతో ఢీకొట్టి అతనిపైనే దౌర్జాన్యానికి దిగిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుడు గుండా మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని స్థానిక మార్వాడి బజార్ నుండి తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో అదే బజార్‌లో ఆసుపత్రికి వెళ్తున్న క్రమంలో ప్రైవేట్ పిల్లల ఆసుపత్రి డాక్టర్‌కు చెందిన కారు మధుకర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అతడు కిందపడగా తీవ్ర గాయాలై రాక్తస్రావం జరిగింది.



బాధితుడు వెంటనే లేచి ఆసుపత్రి ఎదుటకు వెళ్లి కిందపడి ఉంటే లేపకుండా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించడంతో నువ్వ నన్ను ప్రశ్నించడం ఏంటని డాక్టర్ స్వయంగా మధుకర్ గళ్ల పట్టి ఎదురుదాడిగి దిగాడు. దీంతో ఆసుపత్రి సిబ్బంది అంతా వచ్చి మధుకర్‌పై ముకుమ్మడిగా దాడికి దిగి రౌడీల్లా ఇష్టానుసారంగా చితక్కొట్టారు. అంతలో డాక్టర్ తండ్రి వచ్చి మళ్లీ మధుకర్ మోహంపై తీవ్రంగా చెప్పుతో కొట్టాడని మధుకర్ ఆవేదన వ్యక్తం చేశారు. నేను రాజకీయ నాయకుడ్ని నన్ను ఎవరు ఏం చేయలేరని దౌర్జన్యానికి పాల్పడడం సిగ్గుచేటని స్థానిక ప్రజలు చర్చించుకున్నారు. ప్రాణాలు పోసే డాక్టర్ ప్రాణాలు పోయేలా కొట్టడం ఎంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

గార్ల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను సోమవారం గార్ల మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సారథ్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించగా 50కి రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో గుండా వెంకట్‌రెడ్డి, ధనియాకుల రామారావు, భూక్య నాగేశ్వరరావు, సైదయ్య, ఇందుర్తి వెంకటరెడ్డి, ప్రవీణ్, హత్తిరాం, అర్జున్, అశోక్, యాకుబ్‌పాషా, శ్రీనివాసరావు, పళ్ళ నర్సయ్య, నరేందర్ జైన్, మల్లిబాబు, మాలోత్ మాన్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాద్యాయులకు సన్మానం

చిన్నగూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల ఉత్తమ ఉపాద్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో రవికుమార్ మాట్లాడుతూ అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి జ్ఞానం అనే వెలుగును నింపేదని అన్నారు. చదువు, సంస్కారాన్ని నేర్పుతూ ఉపాద్యాయులందరూ పట్టుదలతో, అకుంటిత దీక్షతో పనిచేసి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి వారి పాఠశాలల్లో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం మండలస్థాయిలో ఎంపిక చేయబడిన ఉత్తమ ఉపాద్యాయులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెహమాన్, సతీష్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, లలిత, వీరస్వామి, రజిత, ఫర్హత్, సల్మా, లలిత, లీల, ఉషశ్రీ, రామకృష్ణ, సుగుణాకర్, వెంకట్రాం నర్సయ్య, నాగేశ్వరరావు, జక్కి నాగేష్, విమల, షమీం, సుల్తానాబాద్ రాంబాబు, ఆయా పాఠశాలల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలి

గార్ల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:



త్వరలో జరుగనున్న జెడ్పిటీసీ, ఎంపిటీసీ ఎన్నికల నేపథ్యంలో ప్రచురించిన ఎన్నికల జాబితాపై నేడు రాజకీయ పార్టీలు అభ్యంతరాలు తెలియజేయాలని ఎంపిడివో మంగమ్మ సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రచురించిన ఓటర్ల జాబితాపై మంగళవారం లోగా అభ్యంతరాలు తెలియజేయాలని, 10వ తేదీన తుదిజాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, ధనియాకుల రామారావు, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కట్టె బోయన శ్రీనివాస్, జి.సక్రు, శీలంశెట్టి రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గర్భినీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



గర్భినీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భినీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. గ్రామాల్లో గర్భినీ స్త్రీల నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు విజయలక్ష్మి, హెచ్‌వి సంధ్యారాణి, ఎల్టీ స్వప్న, ఏఎన్‌ఎంలు ప్రభావతి, విజయలక్ష్మి, రజిత, బుజ్జమ్మ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

బయ్యారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:



ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను బయ్యారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని గంధంపల్లి-కొత్తపేట ఉమ్మడి గ్రామపంచాయతీల పరిధిలో గ్రామ అధ్యక్షులు కారుబోతుల రాంమ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇందిరాగాంధీ సెంటర్‌లో మొక్కలునాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ జూకంటి సీతారాంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యాయామ ఉపాద్యాయుడు యాకయ్యకు సత్కారం

బయ్యారం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో వ్యాయామ ఉపాద్యాయునిగా పనిచేస్తున్న బయ్యారం మండలానికి చెందిన బుర్ర యాకయ్య జిల్లా ప్రైవేట్ ఉత్తమ వ్యాయామ ఉపాద్యాయునిగా ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గందు మురళి అతన్ని ప్రశంస పత్రం, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రిన్సిపల్ మదార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాన్ని నింపుతూ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ క్రీడారంగంలో అనేకమంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారుచేశారని తెలిపారు. పాఠశాల ఉపాద్యాయ బృందం, సిబ్బంది యాకయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. వరుసగా రెండవసారి జిల్లా ప్రైవేట్ ఉత్తమ వ్యాయామ ఉపాద్యాయునిగా ఎంపికవడం పట్ల బయ్యారం పేరును జిల్లాస్థాయిలో నిలపడం గ్రామానికి నిజమైన గౌరవం అని పలువురు అభినందనలు తెలిపారు.

## ఉపాద్యాయుల సర్దుబాటు, పాఠశాలల బలోపేతంపై సమావేశం

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం ఐడిఓసిలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దేశీరాం అన్ని ఉపాద్యాయ సంఘాల నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ ప్లస్‌లో ఉన్న ఉపాద్యాయుల సర్దుబాటు అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖలో నడుస్తున్న పాఠశాలల బలోపేతంపై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.భాస్కర్, డి.రాములు, సి.హెచ్ కొమ్మాలు, విజయ, పి.శ్రీనివాస్, సక్రు, ఈసం సురేందర్, పెనుక ప్రభాకర్, బి.హరిసింగ్ రాథోడ్, జి.శంకర్, జె.శంకర్, ఎస్.బిక్షం, కె.భాస్కర్, వీరునాయక్, జి.శ్రీనివాస్, శ్రీధర్, ఎస్.కె యాకుబ్, భద్రు, రమేష్, బాలాజీ, బి.హరికిషన్‌లు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

*నరసింహుల పేట సెప్టెంబర్8 ప్రభాత వార్త*

మండలంలోని గురుపూజోత్సవం పురస్కరించుకొని మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ చూపించిన 14 మంది ఉపాధ్యాయులతో పాటు మండలంలో సర్వ శిక్ష అభియాన్ ద్వారా విధులు నిర్వహిస్తున్న సి ఆర్ పి శేషు వారి ఉత్తమ మండల స్థాయి ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని





ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో లక్ష్యంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యతమైన విద్య బోధించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతుందని దీనిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో బోధన కల్పిస్తున్న ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్క పాఠశాల ఉపాధ్యాయులు ఒక్కొక్క వినూతనంగా బోధన కల్పించి మండలంలోని ఆదర్శంగా నిలిచడం జరిగిందని ఇదే కాకుండా రాబోయే సెప్టెంబర్ ఐదు లోపు అన్ని పాఠశాలలో ఉపాధ్యాయ బృందం పోటీ తత్వంతో మండలంలోని విద్యా వ్యవస్థను జిల్లాలోనే నర్సింహులపేట మండలాన్ని ఉత్తమ విద్యా మండలం గా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఓ వెంకటయ్య లచ్చు వివిధ సంఘాల బాధ్యులు పూర్ణచందర్ సంజీవ క్రాంతి కుమార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి అండగా ఉండి,ఆదుకుంటా

### ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

*నరసింహుల పేట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*

నరసింహుల పేట మండలం గోపతండ గ్రామపంచాయతీ కార్యాలయంలో మల్టీపర్పస్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న అజ్మీరా



బాలకిషన్ ఇటీవల విధి నిర్వహణలో గాయపడి చికిత్స పొందుతున్న అజ్మీర బాలకిషన్ సోమవారం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి విధి నిర్వహణలో రెండు చేతులు కోల్పోయిన కిషన్ కుటుంబానికి ప్రభుత్వపరంగా అండగా ఉండి ఆదుకుంటానని వారి కుటుంబానికి భరోసా కల్పించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించి తెలుగు ఎల్ ఓ సి దార రెండు కుర్తిమ చేతులతోపాటు వారి కుటుంబంలో ఉన్నత చదువు చదివి ఉంటే ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొబ్బ సోమిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ రాజేందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ పాపా నాయక్ రామారావు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ పాఠశాలకు కృత్య మేల లో మొదటి బహుమతి

*ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మల్లంపల్లి హైస్కూల్లో నిర్వహించిన కృత్య మేల కార్యక్రమంలో శ్రీనగర్ పాఠశాలకు మొదటి బహుమతి లభించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వివిధ రకాల కృత్యాలు తయారు చేయడంతో ఈ బహుమతి లభించింది. మండల విద్యాశాఖాధి కారి చేతుల మీదుగా బహుమతి అందజేశారు.

## ఉపాధ్యాయురాలిని విధుల నుండి తొలగించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ల్.రవి

*ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాత వార్త :*

తాడ్వాయి మండలం మేడారం ఆశ్రమ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం హాస్టల్ లో ఉపాధ్యాయురాలిగా వృత్తి నిర్వహిస్తున్న హిందీ టీచర్ పద్మ అనే ఉపాధ్యాయురాలు విద్యార్థులతో అనుచితంగా అమానుషంగా వ్యవహరిస్తూ పిల్లలపై దాడి చేస్తుందని వెంటనే అలాంటి ఉపాధ్యాయురాలని సస్పెండ్ చేసి విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ల్ రవి అధికారులను పత్రిక ప్రకటనలో కోరారు అనంతరం ఆయన మాట్లాడుతూ తాడ్వాయి మండలం మేడారం హాస్టల్లో ఇంగ్లీష్ మీడియం చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని కాక.సాయి ప్రసన్న అనే అమ్మాయి అనారోగ్యంతో హాస్టల్లో ట్రీట్మెంట్ తీసుకుంటుందని తెలియగానే ఎస్ఎఫ్ఐ బృందం ఆమెను



పరామర్శిస్తూ మాట్లాడడం జరిగిందని వారం రోజుల క్రితం అనారోగ్యం రిత్య తన సొంత గ్రామమైన రామన్నాపూర్ వెంకటాపురం మండలానికి వెళ్లడం జరిగింది. అనంతరం ట్రీట్మెంట్ తీసుకునే హాస్టల్ కు వచ్చాక శనివారం హాస్టల్ లో తరగతి గదిలోనే హిందీ టీచర్ ఇన్ని రోజులు ఎక్కడికి పోయావు ఎందుకు వెళ్లావు బజార్లలో తిరగడానికి వెళ్ళావా ? హోంవర్క్ చేయలేదు చదవలేదు అని నాన్న బూతులు తిడుతూ కొడుతూ కాలితో తన్నడం జరిగిందని తెలియజేశారు. తల్లిదండ్రులను విడిచి పెట్టి వచ్చి హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు తల్లిదండ్రుల్లాగా చూసుకోవాల్సిన ఉపాధ్యాయులు పిల్లలను ఇష్టరితి లో కొడుతూ తిడుతూ వ్యవహరిస్తూ ఆయా వృత్తి ని మర్చిపోయి వృత్తి కే చెడ్డపేరు తీసుకువస్తున్నారని అన్నారు. పద్మ అనే మేడం గతంలో కూడా విద్యార్థులతోనే ఈ విధంగానే అమానుషంగా కొడుతూ తిడుతూ వ్యవహరిస్తూదని తెలియజేశారు. మేడం ఆ విదంగా కొట్టేసరికి నిన్న సాయంత్రం సాయి ప్రసన్న అనే పదవతరగతి అమ్మాయి 16,17జ్వరం గోళీలు మింగడం వల్ల అమ్మాయి అపస్మారక స్థితి లో కి వెళ్లడం జరిగింది. వెంటనే హాస్టల్ సిబ్బంది ములుగు హాస్పిటల్ కు తీసుకు వచ్చి ట్రీట్మెంట్ ఇస్తున్నారని తెలియజేశారు. పిల్లల పట్ల ఇంత కర్కాషంగా వ్యవహరిస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు పద్మ ను సస్పెండ్ చేసి విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేసారు. లేని యెడల ఆందోళపోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్ గణేష్ సాయి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.






# తొర్రూరు వార్త

## పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

*మహబూబాబాద్ రూరల్,ప్రభాతవా*

ఇటీవల ప్రభుత్వం విద్యాశాఖ శాఖలో నిర్వహించిన పదోన్నతులలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అన్నారు.



సోమవారం టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు కే గిరిజ, జడ్పీహెచ్ఎస్ కంబాలపల్లికి, ఎస్ రఘువేందర్ జెడ్పీహెచ్ఎస్ రాజోలుకు, ఎస్ వెంకటేశ్వర్లు జడ్పీహెచ్ఎస్ గార్లకు, కొలుపుల వీరన్న జడ్పీహెచ్ఎస్ జయంతి కాలనీకి పదోన్నతి పై వెళ్లారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆ ఉపాధ్యాయులను టిపిటిఎఫ్ నాయకులు శాలువా, పూలదండలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, రాష్ట్ర కౌన్సిలర్ ఏ సువర్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, చీకటి ఉపేందర్, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, మహబూబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఘనపురం బిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి, కురవి మండల అధ్యక్షులు గుండ్ల విజయకుమార్, బయ్యారం మండల అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ కిషన్, ఎం భావ్ సింగ్ గార్ల మండల అధ్యక్ష కార్యదర్శులు జి బాలాజీ, పాపావత్ యాదగిరి, గుగులోత్ సంతు, దబ్బా నరేష్, బి మంగీలాల్, సోమ రవి, సజ్జనం వెంకటేశ్వర్లు, మోహన్ నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

## యూరియా పంపిణి..

### పరిశీలించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

*ఇనుగుర్తి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ద్వారా యూరియా పంపెనీణి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం అకస్మాత్తుగా చేరుకొని స్వయంగా పరిశీలించారు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వరుస క్రమంలో అందే విధంగా చర్యలు తీసుకున్నారు యూరియాకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా యూరియా పంపిణీ జరగాలని క్యూలైన్లో తోపులాటలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఇన్ పేషంట్ అవుట్ పేషంట్ రిజిస్టర్ పరిశీలించి సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని నిరక్ష్యంగా వ్యవహరించకుండా ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు ఎప్పటికప్పుడు సరిపడా మందులను అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆస్పత్రిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా శ్రద్ధ వహించాలన్నారు



# కొత్త రోడ్లు నిర్మించాలి.

## ములుగు కలెక్టర్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ధర్నా.

## సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్.

*ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*

ములుగు ములుగు జిల్లాలోని ములుగు మండలంలోని. నూతన రోడ్లు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ ములుగు మండల సమితి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ములుగు మండలంలోని జగ్గన్నగూడెం గ్రామం నుండి కొత్తగూడెం మండలం ఊటాయి రాంపూర్ వరకు. సుమారు 15 కిలోమీటర్ల వరకు రోడ్డు నిర్మించాలని. మరియు ములుగు మండలం కొత్తూరు యాపల గడ్డ నుండి పొట్లపూర్ సుమారు నాలుగు కిలోమీటర్లు. పంచోత్కలపల్లి. నుండి కన్నయగూడెం వరకు నాలుగు కిలోమీటర్లు. కన్నయ్య గూడెం గ్రామం నుండి లక్నవరం సరస్ కట్ట పైకి సుమారు 5 కిలోమీటర్లు. నూతన




రోడ్లు నిర్మించాలని. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేసినారు. ఈ నూతన రోడ్ల వల్ల ములుగు మండలం నుండి కొత్తగూడెం మండలానికి నల్లవెల్లి మండలానికి గోవిందరావుపేట మండలానికి ప్రజా సంబంధాలు గిరిజన ఆదివాసి సంబంధాలు మెరుగైతే అన్నారు. ప్రజల రవాణా కొరకు. ములుగు మండలం అభివృద్ధి కొరకు రోడ్లు తప్పనిసరి అన్నారు. గిరిజన సంబంధాలు మానవ సంబంధాలు ఈ నూతన రోడ్లతోని భవిష్యత్తులో బలపడతాయన్నారు. ఈ నూతన రోడ్లు లేక ప్రజలు అనేకమైన రవాణాచార్యులు భరించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. సుమారు రోడ్డు లేక 50 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రావణా సౌకర్యాల కోసం నూతన రోడ్లను మంజూరు చేయాలని లేనిచో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ ధర్నా సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ధర్నా అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా ఆందోళన పోరాటాల కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు. మండల కార్యదర్శి ముత్యాల రాజు. సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య. కవిటి నారాయణ. మంకిడి కృష్ణయ్య. కల్తీ తిరుపతి. ఈసం మహేందర్. బానోతు నారాయణ సింగ్. భూక్యాపురం సింగ్. నరసయ్య. సాంబయ్య. సంపత్. సుమారు 100 మంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్మానం

*ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ని సోమవారం ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గడ్డం భద్రయ్య మాట్లాడుతూ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు అన్ని వసతులు కల్పించాలని సూచించారు. అన్ని రకాల ఉచిత మందులు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు జేరిపోతుల పైడి పాల్గొన్నారు.



# మల్లంపల్లిలో టిఎల్ఎం మేలా

## ఉపాధ్యాయులు కృత్యాధార బోధన చేయాలి

## ఎంఈఓ వజ్జ తిరుపతి

*ములుగు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :*

ములుగు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ మల్లంపల్లిలో టి ఎల్ ఎం మేళాను మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి



ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విషయాలవారిగా 94 రకాల కృత్యాలను ప్రదర్శించినారు. ప్రతి సబ్జెక్టు నుండి రెండు ఉత్తమ కృత్యాలను జిల్లా



స్థాయికి ఎంపిక చేశారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు వివిధ జిల్లా, మండల సంఘాల భాద్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హరిత రేటింగ్ పూర్తి చేసుకోవాలి

*గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో స్వచ్ఛ్ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని ఎమ్మీఓ రవికుమార్ కోరారు. ఈమేరకు



సోమవారం గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు 103 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని, ఈ విద్యా సంస్థల్లో విధిగా స్వచ్ఛ్ హరిత విద్యాలయ రేటింగ్‌ను విజయవంతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. ఇది కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం అయినందున తప్పనిసరిగా సంబంధిత యాప్‌లో వివరాలను నమోదు చేయాలని, దీనిపై ఏమైనా సందేహాలు ఉంటే రిసోర్స్ పర్సన్లను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్లు ఆదినారాయణ, రాము, మనోహర్ పాల్గొన్నారు.

# కేసముద్రం మండలంలో కలెక్టర్ పర్యటన

*కేసముద్రం, సెప్టెంబర్ 8, ప్రభాతవా*

జ్తిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం కేసముద్రం మండలంలో పర్యటించారు. పిఎసిఎస్ ద్వారా కొనసాగుతున్న యూరియా పంపిణీని పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ జరగాలని క్యూ లైన్ లలో తోపులాట జరగకుండా పోలీసు సిబ్బంది గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కెజిబివిని తనిఖీ చేసి స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. స్థానిక పి హెచ్ సిని సందర్శించి ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్, స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యంపై టీచర్లు ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.






# యూరియా పంపిణి పరిశీలించిన ఆర్డీఓ

*గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*

గూడూరు మండలంలో యూరియా పంపిణి ప్రక్రియను మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి సోమవారం పరిశీలించారు. గత కొన్ని రోజులుగా యూరియా పంపిణిలో ఏర్పడుతున్న ఇబ్బందుల ధృష్ట్యా పంపిణి విధానాన్ని మార్చి క్లస్టర్ల వారీగా రైతులకు యూరియా అందించే



దిశగా మండల అధికారులు చర్యలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈనెల 7 నుండి ఈ ప్రక్రియను ప్రారంభించి తొలుత రెండు క్లస్టర్ల పరిధిలో 888 బస్తాల యూరియా పంపిణి చేసారు. ఇదే విధానంలో సోమవారం కూడా మండలంలోని బొల్లెపెల్లి, రాజనపల్లి గ్రామపంచాయతీల రైతు సోదరులకు గూడూరు రైతు వేదిక ద్వారా 444 బస్తాల యూరియా విక్రయించారు. కాగా యూరియా పంపిణి విధానాన్ని పరిశీలించేందుకు మండలంలో పర్యటించిన ఆర్డీఓ యూరియా స్టాక్ చేసి ఉంచిన పిఎసిఎస్ గిడ్డంగిని, యూరియా కోసం రైతులకు కూపన్లు ఇస్తున్న రైతువేదిక భవనాన్ని సందర్శించారు. కూపన్ల జారీ, యూరియా పంపిణి ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేసారు. ఆర్డీఓ వెంట మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎఓ అబ్దుల్‌మాలిక్ ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష

*గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త*

మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి మండలంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై సోమవారం



మండలానికి చెందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని 17 ఎంపిటిసి స్థానాలు, ఒక జెడ్పీటీసి స్థానానికి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూలు మేరకు మండలంలో 88 పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఈనెల 6న పబ్లిక్ ప్రకటన చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎంపిటిసి స్థానాల వారీగా ఓటర్ల జాబితాలను కూడా పబ్లిష్ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎస్ఇసి షెడ్యూలు ప్రకారం ఈ ప్రక్రియపై అభ్యంతరాల స్వీకరణ అనంతరం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించినట్లు ఎంపిడిఓ తెలిపారు.

# అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-37 గిరిజన గ్రామాలను ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ కింద ఎంపిక**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఆది కర్మయోగి అభియాన్ మిషన్‌ను గ్రామస్థాయిలో మూవ్ మెంట్ లాగా అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఆది కర్మయోగి అభియాన్ మిషన్ పై మిషన్ భగీరథ, విద్య, వైద్య, డిఆర్డిఓ, గిరిజన సంక్షేమ, మహిళా సంక్షేమ, అటవీ తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ ప్రాసెస్ ల్యాబ్ అవగాహన సమావేశం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన జిల్లాలో కాటారం, పలిమెల, మహాముత్తారం, మహాదేవపూర్ మండలాల్లోని 37 గిరిజన గ్రామాలను ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. గిరిజన




ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతిష్టాత్మకమైన సుపరిపాలనకు 17 శాఖల సమన్వయంతో ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో డిస్టిక్ ప్రాసెస్ ల్యాబ్ గా ఎంపిక చేసిన సిబ్బందికి కార్యక్రమ అమలుపై 15 అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అవగాహన పొందిన సిబ్బంది గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టబడిన ఈ పథకాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుపరిపాలన, సేవల్లో పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో చేపట్టారని తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా పనిచేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యామని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అన్ని శాఖల సిబ్బంది ఆదికర్మ యోగి మిషన్ పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, ఏదేని సమస్య వస్తే ఇది నా శాఖకు సంబంధించినది కాదన్న ధోరణిలో వ్యవహరించొద్దని ఆయన సూచించారు. ఏదైనా సమస్య ఒక శాఖ దృష్టికి వచ్చినట్లయితే ఆ శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. వచ్చిన ప్రజల సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవటమే మన ముందున్నటువంటి ప్రధాన కర్తవ్యమనిఆయన పేర్కొన్నారు. ఈ మూడు రోజుల అవగాహన కార్యక్రమంలో సమగ్ర కార్యాచరణ తయారుచేసి అన్ని గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల అమలు ద్వారా గ్రామస్థాయిలో మంచి ఫలితాలు రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఆర్డిఓ బాలక్రిష్ణ, డీఈఓ రాజేందర్, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికి యూరియా అందుతుంది

**-రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు**

**-రైతులతో మమేకమైన పోలీస్ బాస్**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

జిల్లాలో రైతులందరికి యూరియా అందుతుందని ఎవరు కూడా అధైర్య చెందవద్దని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. సోమవారం ఉదయం నుండే జిల్లా అంతటా కలియతిరిగి రైతులతో మమేకమై ఎవరు కూడా ఇబ్బందులు పడొద్దని యూరియా అందరికి అందుతుందని ధైర్యం నింపారు. ఈ క్రమంలో జిల్లా



కేంద్రంలోని స్థానిక సొసైటి కార్యాలయం వద్ద యూరియా కోసం క్యూలైన్లో ఉన్న రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. యూరియా కోసం వచ్చిన రైతులతో ఆప్యాయంగా మాట్లాడి రైతులందరికి యూరియా అందేలా చూస్తానని చెప్పడంతో రైతులు ఎస్పి మాట మేరకు క్రమశిక్షణతో క్యూలైన్లో నిల్చొని నిదానంగా యూరియా బస్తాలను తీసుకెళ్లారు. ఎస్పి వెంట సిఐ మహేందర్‌రెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

**-జిల్లాలో ఎస్పి సుడిగాలి పర్యటన:**

జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఉదయం నుండి జిల్లాకేంద్రంతో పాటు ఆయా మండలాల్లోని యూరియా కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడి సక్రమంగా యూరియా పంపిణి జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులు కూడా నిదానంగా అధికారులకు సహకరిస్తూ యూరియా బస్తాలు తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా అంతటా పోలీసుల పర్యవేక్షణలో యూరియా సక్రమంగా పంపిణీ జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# న్యాయ సంబంధమైన అంశాలపై అవగాహన ఉండాలి

**-జిల్లా జడ్జ్ అఖిల**

**-మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'లీగల్ అవగాహన సదస్సు'**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, సంఘమిత్ర డిగ్రీ కళాశాల భూపాలపల్లి లో "లీగల్ అవగాహన సదస్సు" ఘనంగా నిర్వహించారు. సమాజంలో న్యాయ అవగాహన పెంపొందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి అఖిల గారు ముఖ్య అతిథిగా హాజరై, చట్టాలపై విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించారు. జడ్జి మాట్లాడుతూ.."ప్రతి పౌరుడికి, ముఖ్యంగా యువతకు, న్యాయసంబంధిత అంశాలపై స్పష్టమైన అవగాహన అవసరం అని అన్నారు. గృహహింస (డొమెస్టిక్ వైలెన్స్), బాలలపై




లైంగిక వేధింపులపై పోక్సో చట్టం, పోష్ ఆక్ట్, 181, చైల్డ్ లైన్ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. చట్టాన్ని తెలిసినవారే తమ హక్కుల్ని కాపాడుకోగలరన్నారు. అందుకే ఈ తరహా కార్యక్రమాలు ఎంతో అవసరం," అని వివరించారు. అనంతరం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి మల్లీశ్వరి మాట్లాడుతూ.."నేటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తు. వారు చట్టాలపై అవగాహనతో ఎదగాల న్నారు. మహిళలకు మాత్రమే కాకుండా పురుషులకు కూడా చట్ట పరిరక్షణ ఉందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ న్యాయ సూత్రాలు, హక్కులు, బాధ్య తలు తెలుసుకోవడం కీలకం," అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత విభాగ సిబ్బంది అనూష, మమత, కృష్ణ, సురేష్, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ తిరుపతి, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ గాయత్రి, కళాశాల అధ్యాపకులు ప్రవీణ్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్య యత్నం...!

**-హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన తహసీల్దార్, సిబ్బంది**

**-అధికారుల వేదింపులా...? కుటుంబ సమస్యలా...?**

నల్లబెల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ఓ ప్రభుత్వ ఉద్యోగి తన కార్యాలయంలో క్రిమీ సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్ల మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం చోటుచేసుకుంది. తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగి వాంకుడోతు కల్పన సుమారు మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో తన హ్యాండ్ బ్యాగ్‌లోనుండి క్రిమీ సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటంతో గమనించిన సిబ్బంది తహసీల్దార్‌కు తెలియజేయడంతో తహసీల్దార్ ముప్పు కృష్ణ తన వాహనంలో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడిన ఉద్యోగి కల్పనది కుటుంబ సమస్యలా, అధికారుల వేదింపులా అనే విషయం తెలియాల్సి ఉంది. ఈ సంఘటన చోటు చేసుకున్న కాసేపటికే మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు దావనంలా వ్యాపించి ఎవరి నోట విన్నా ఈ సంఘటన గురించే మాట్లాడుకోవటమే జరుగుతుందని పలువురు పేర్కొన్నారు.

# "ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం"

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రజల నుండి మొత్తం 15 వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని, ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా కట్టుబడి ఉంటామని, పారదర్శకతతో పనిచేయడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

భూపాలపల్లి జిల్లా : పలిమేల, గణపవరం
మహబూబాబాద్ జిల్లా : మరిపేడ, కురవి, పెద్దవంగర, దంతాలపల్లి
ములుగు : కన్నాయిగూడెం, వరంగల్ : నడిగూడ

వార్త

సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# స్వస్థ నారి - సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమాలకు షెడ్యూల్ తయారు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టిన స్వస్థ నారి - సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో స్వస్థ నారి - సశక్త పరివార్ అభియాన్ పథకంపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అభియాన్ ద్వారా దేశవ్యాప్తంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి, మహిళలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలను అందించనున్నారని తెలిపారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, బలోపేతం చేయడం కుటుంబాల ప్రగతికి అత్యంత ముఖ్యమని అన్నారు. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "స్వస్థ నారి - సశక్త పరివార్



అభియాన్" పేరుతో ఆరోగ్య కార్యక్రమాలను సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారని,. గాంధీ జయంతిన ఈ కార్యక్రమం ముగియనుందని వివరించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ మాసంతో సమన్వయం చేస్తూ ఈ అభియాన్‌ను దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని మధ్యప్రదేశ్ లోని ఇండోర్ నగరంలో ప్రధానమంత్రి ప్రారంభిస్తారన్నారు. మహిళలకు రక్తపోటు, మధుమేహం నోటి, రొమ్ము, గర్భాశయ ముఖం క్యాన్సర్ స్క్రీనింగ్ ఉంటుందని అలాగే రక్తహీనత పరీక్షలు, యువతులకు, మహిళలకు సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ట్యూబర్కులోసిస్, సికిల్ సెల్ వ్యాధి పరీక్షలతో పాటు నిపుణులైన వైద్యుల సేవలు. మొదలైనవి అందంచడం జరుగుతుందని తెలిపారు. తల్లి బిడ్డ సంరక్షణ, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, కౌన్సిలింగ్, ఎంసిపి కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే పిల్లలకు అవసరమైన టీకాలు అందజేయడం కూడా జరుగుతుందని తెలిపారు. మాసిక ధర్మ పరిశుభ్రత, పోషకాహారంపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వయం సహాయ సంఘాలు, స్థానిక సంస్థల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఆర్డీఓ బాల కృష్ణ, ఆర్డీఓ రవి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు అమూల్యమైనదే

**-ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు అమూల్యమైనదని ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12 జడ్పిటిసి, 109 ఎంపిటిసి స్థానాలకు జరగనున్న ఎన్నికలు సజావుగా జరిగేలా 580 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

-జిల్లాలో ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్లు
-పురుషులు - 1,47,388 మంది
-మహిళలు - 1,54,744 మంది
-ఇతరులు - 15 మంది
-మొత్తం - 3,02,147 మంది ఓటర్లున్నారని తెలిపారు.

అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. ముసాయిదా ఓటరు, పోలింగ్ కేంద్రాల జాబితా జిల్లాలోని అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. వాటిని పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే 6వ తేదీ నుండి 8 వ తేదీలలోపు లిఖితపూర్వకంగా ఎంపిడివోలకు అందచేయాలని సూచించారు. అందిన అభ్యంతరాలను 9వ తేదీన పరిష్కరించి, తుది ఓటరు మరియు పోలింగ్ కేంద్రాల జాబితాను ఈ 10వ తేదీన ప్రకటిస్తామని స్పష్టం చేశారు. 600 మంది ఓటర్లను ప్రామాణికంగా తీసుకుని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ, ఇంఛార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లా ప్రజావాణీలో 68 దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని 68 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుదారుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత, కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. పరిష్కారంలో జాప్యం జరగొద్దని హెచ్చరించారు. సంబంధిత శాఖాధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులనకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తుకు స్పష్టమైన సమాధానం, తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగానికి తెలియజేయగల వేదికని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ రాజన్నను దర్శించుకున్న కలెక్టర్ సత్య ప్రసాద్

సారంగాపూర్ ప్రభాత వార్త :

మండలం లోని పెంబట్లకోనాపూర్ గ్రామ దుబ్బరాజేశ్వరస్వామి ఆలయం లో సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అభిషేకం చేశారు. దేవాలయమునకు వచ్చిన కలెక్టర్ దంపతులకు దేవాలయ కార్యనిర్వహణాధికారి అర్చకులు చే పూర్ణకుంభ తో స్వాగతం పలికారుప్రత్యేకపూజల అనంతరం వేదఆశీర్వాదము, స్వామివారి శేష వస్త్రము, చిత్రపటం, ప్రసాదములు అందజేశారు.

# వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణనే ధ్యేయం

**నీట్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజయ్య**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణనే ధ్యేయంగా పనిచేస్తామనినీట్ పేరెంట్స్ అసోసియేషన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నీట్ విద్యార్థులకు ఎంబీబీఎస్ సీట్లలో స్థానికత అంశం జి ఓ 33 అమలుపై ఉద్యమించి సాధించుకున్న నీట్ పేరెంట్స్ వైద్య విద్యార్థులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర స్థాయి అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా మల్లోజు సత్యనారాయణ చారి, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా పొడి శెట్టి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జాయింట్ సెక్రెటరీలుగా డి.రఘుపతి, రాజు, చీఫ్ అడ్వైజర్ గా బీరెల్లి కమలాకర్ రావు, కోశాధికారిగా ఎం . శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్. భాస్కర్ రావు, కే. రవి కుమార్, పి. సుజాత, కార్యవర్గ సభ్యులుగా గడ్డం స్వప్న, పబ్బం మానస, కే నరహరి, టి. రత్న ప్రసాద్, నరేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ వైద్య విద్యార్థుల స్థానికత కు సంబంధించిన జీవో 33 గత ఏడాది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో 86 మంది తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థులు ఎంబిబిఎస్ లో సీట్లు కోల్పోయారని, ఈ ఏడాది కూడా మళ్లీ అదే విధంగా 459 మంది వైద్య సీట్లు కోల్పోవాల్సిన పరిస్థితి తలెత్తగా జీవో 33 ఖచ్చితంగా అమలు చేయాలని నీట్ పేరెంట్స్ అంతా కలిసి పలు ఉద్యమాలు చేపట్టి విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ స్థానికత సంబంధించి జీవో 33 అమలుపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని, అలాగే తెలంగాణ ప్రభుత్వానికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అనేది తెలంగాణ స్థానికత అంశంపై పోరాడమే కాకుండా, భవిష్యత్తులో వైద్య కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చిన మనం స్పందించే విధంగా ఇదే అసోసియేషన్ ను కొనసాగించాలని నిర్ణయంతో రాష్ట్రస్థాయి నీట్ పేరెంట్ అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ర్యాగింగ్ లాంటి వివిధ వైద్య విద్యార్థుల సమస్యలపై పోరాటం జరపడంతో పాటు వైద్య విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేస్తామని, మా విద్యార్థుల సమస్యలను ఇటు ఆందోళన కార్యక్రమాల ద్వారా కావచ్చు లేదా వినతి పత్రాలు ద్వారా కావచ్చు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి కమిటీతో పాటు ఉమ్మడి 10 జిల్లాల స్థాయిలో ఇన్చార్జిలను నియమించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్న దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్న దృష్ట్యా ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రహదారులు, కాజ్ వేపై నీరు నిలిచే అవకాశముంది కాబట్టి ప్రజలు అలాంటి రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చేయాలని తెలిపారు. వాహనాలు, ప్రజలు వెళ్లకుండా అడ్డుగా ట్రాక్టర్ల తో భారీ కేండింగ్ చేయాలని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, వ్యవసాయ, రవాణా, విద్యుత్, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలు, సూచనలు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షపాత పరిస్థితులను నిరంతరం పర్యవేక్షి ంచాలని ప్రజలకు, పశువులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదని ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాలు తుచ తప్పక పాటించాలని అన్నారు. అత్యవసర సేవలకు ప్రజలు కంట్రోల్ రూం9030632608 నంబరుకు కాల్ చేయాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు వర్షంలో ఇళ్ల నుండి బయటకు రావద్దని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఐక్యతతోనే పద్మశాలిల అభ్యున్నతి సాధ్యం

ప్రభాతవార్త సుబేదారి:

పద్మశాలీల అభివృద్ధికి బాటలు వేద్దాం ప్రొఫెసర్. గడ్డం భాస్కర్ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో బ్యాంకు నెలకొల్పాలి. వేముల నాగరాజు వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు . ఎల్లప్పుడూ నేను అందుబాటులో ఉంటా, ఐ క్యంగా ఉండండి. గడ్డం కేశవమూర్తి ప్రముఖ జర్నలిస్ట్. పెద్ద ఎత్తున హాజరైన సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యద ర్శులు పద్మశాలిల ఐక్యత, పండుగలు, సంస్కృతి వికాసం, కార్తీకవ ాస వనభోజనాలపై చ్ఛ పద్మశాలీలు అంతా ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని, ఐక్యతతోనే కుల అభివృద్ధి జరుగుతుందని, శక్తివంతమైన పద్మశాలి సమాజ నిర్మాణమే లక్ష ్యంగా పనిచేద్దాం అని . ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ వ్యాఖ్యానించారు. హనుమకొండ కెఎల్ఎన్ రెడ్డి కాలనీలో శ్రీ భక్త మార్కండేయ సేవా సంఘం అధ్యక్షులు వైద్యం రాజగోపాల్ అధ్యక్షతన హనుమకొండ జిల్లా, పట్టణ పద్మశాలీల పరపతి సంఘముల ప్రత్యేక సమావేశం నిర్వహించగా 30 సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ోజనము ,ఫామ్ హౌస్ ఏర్పాటు చేయుటకు శ్రీ. బత్తుల రమేష్ బాబు, అధ్యక్షులు రెడ్డి కాలనీ పరపతి సంఘం గారు ప్రకటించారు. అలాగే శ్రీ కొండ లక్ష ్మణ్ బాపూజీ జయంతి ఏర్పాటుకు ...శ్రీరాజేశం అధ్యక్షులు రెవెన్యూ కాలనీ వారు ముందుకు వచ్చారు. విగ్రహ దాత దొరికినందున విగ్రహ ఏర్పాటు చేయుటకు స్థలము , ప్రభుత్వము నుండి కేటాయింపు చేయించ వలసిందిగా ... అధ్యక్షులు వేముల నాగరాజ్ గారిని కోరుతూ తీర్మానం చేయ నైనది.



దాతలకు ధన్యవాదములు తెలియ చేసి, సంఘాల అధ్యక్షులకు మార్కండేయ ఫోటో ను జ్ఞాపకంగా అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం భాస్కర్ భవిష్యత్తులో పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలన్న పరపతి సంఘాలు, పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో పరిణితి చెంది ఆర్థికంగా ఉన్నప్పటికీ పద్మశాలిల నవ సమాజ నిర్మాణం కోసం ముందుకు రావడంలేదని, పద్మశాలిల అభివృద్ధి కోసం వారంతా ముందుకు వచ్చి కుల అభివృద్ధికి, రాజకీయ ఎదుగుదలకు సహకారం అందించాల్సిన సమయం ఆసన్నమైందని, ఇకనుండి ఎన్నికలు ఏవైనా మనల్ని నిలబడితే గెలిపించుకోవాల్సిన అవసరం మనపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు బొద్దుల వెంకటేశ్వర్లు, జిల్లాలోని పరపతి సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాలవికాసా ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 8




ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పాలకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో, గ్రామస్థుల ఆరోగ్య రక్షణకు వాటర్ ప్లాంట్స్ ను మంజూరు చేయాల్సిన అవసరం ఉందని కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థనను గమనించిన ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి గారు, సానుకూలంగా స్పందించి అత్యంత త్వరలోనే పాలకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలకు వాటర్ ప్లాంట్స్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో పాలకుర్తి ప్రజల అవసరాలు, అభివృద్ధి దిశలో తీసుకోవాల్సిన చర్యలు, గ్రామాల్లో తాగునీటి కొరత నివారణ వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, ప్రజల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామంలో శుద్ధి చేసిన తాగునీరు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రెనోవా బన్ను హాస్పిటల్స్ ప్రారంభంసామాన్యులకు అందుబాటులో అత్యాధునిక క్యాన్సర్ చికిత్స

సెప్టెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ప్రపంచ స్థాయి నాణ్యత కలిగిన క్యాన్సర్ చికిత్సను ప్రజలకు నైపుణ్యత కలిగిన వైద్యులు ద్వారా అందించే లక్ష ్యంగా ఏర్పాటు చేసిన సంస్థ రెనోవా హాస్పిటల్స్. దేశంలో క్యాన్సర్ రోగులకు సమగ్రమైన క్యాన్సర్ చికిత్స అందించడానికి వీలుగా పేరెన్నిక కలిగిన కొద్ది మంది నిపుణులైన క్యాన్సర్ వైద్యులు కలిసి దీనిని స్థాపించాలని నిర్ణయించారు. శ్రీధర్ పెద్దిరెడ్డి నేతృత్వంలో ఉన్న వీరందరూ కలిసి సంయుక్తంగా దేశంలోని క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అత్యున్నతమైన వైద్యాన్ని అందుబాటైన ధరలలో అందించే లక్ష ్యంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ.సయ్యద్ రిజ్వాన్ మసూద్, డిప్యూటీ మేయర్, జి డబ్ల్యూ ఎం సి, వరంగల్, శ్రీమతి డి. విజయలక్ష్మి ్మ సురేందర్, కార్పొరేటర్, 11వ డివిజన్, జి డబ్ల్యూ ఎం సి, వరంగల్,!!డా.పి.కాళీ ప్రసాద్, ఐఎంఏ తెలంగాణ మాజీ అధ్యక్షులు, డా.కె.నాగార్జున రెడ్డి, అధ్యక్షులు, ఐఎంఏ వరంగల్,!!!డా.ఎం.శేషు మాధవ్, టిజిఎంసి సభ్యులు,!!డా.నరేష్, టీజీఎంసి సభ్యులు,!!పలువురు అతిథులతో పాటు డా. రాజేష్ బొల్లం, చీఫ్ మెడికల్ !! హెమటో ఆంకాలజిస్ట్,!!డైరెక్టర్, రెనోవా!!బన్ను హాస్పిటల్స్, వరంగల్,



డా.అలేటి రవీందర్ రెడ్డి, చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్,!!డా.వినోద్ కుమార్ దుస్సా, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, డా.వై. విష్ణు వర్ధన్ రెడ్డి, చీఫ్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, డా.ఎ.నిఖిల్ కుమార్, సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, డా.కె. శివ కుమార్,హెమటో ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్,!!!డా. తరుణ్ రెడ్డి బాణాల, సర్జికల్ ఆంకాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, డా. కిరణ్ బార్లా, కన్సల్టెంట్ రేడియాలజిస్ట్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, డా.ఇండీవర్ కిరణ్, మెడికల్ డైరెక్టర్, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, శ్రీ. జనార్ధన్, రెనోవా గ్రూప్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, శ్రీ రవీంద్రనాథ్ గరగ, సి ఓ ఓ రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, డా.జి. ప్రియాంక, సెంటర్ హెడ్, రెనోవా బన్ను హాస్పిటల్స్, వరంగల్, తో పాటు పలువురు వైద్యులు, ఇతరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న వరంగల్ లో బీసీ మహిళా చైతన్య సదస్సు

సెప్టెంబర్ 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



హనుమకొండ రాంనగర్ లోని బీసీ భవన్ లో ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ( ఓబీసీ) మహిళా విభాగం నాయకులు సోమవారం సమావేశమయ్యారు. ఉద్యమ కిరణం, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నక్కలగుట్ట హరిత హోటల్ లో ఈనెల 10న బీసీ మహిళా చైతన్య సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. ఓబిసి మహిళా నాయకులు, కార్పొరేటర్లతో కలిసి బీసీ మహిళా చైతన్య సదస్సు వాల్ పోస్టర్ ను ఓబీసీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ టీ.విజయలక్ష్మి ్మ ఆవిష్కరించారు... ఈ సందర్భంగా ఓబీసీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ విజయలక్ష్మి ్మ మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన స్థాయిలో రైతాంగ పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించిన వీరవనీత అని గుర్తు చేశారు.... భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం భూసాములకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాటం చేసిందన్నారు...ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ మహిళా సోదరీమణులు అందరూ పాల్గొని బీసీ మహిళా చైతన్య సదస్సును విజయవంతం చేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏనుగుల మానస, చీకటి శారద, ఓబిసి మహిళా నాయకులు తురుపాటి సుశీల, నాయిని సరస్వతి, దికొండ సరిత, మోనిక గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత సేవలతో ఇందిరమ్మ ఇండ్ల 'యాప్'

పరకాల సెప్టెంబర్ 8 (ప్రభాత వార్త)

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు కొత్త 'యాప్' రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని పరకాల పురపాలక సంఘం కమిషనర్ సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు.తమ ఇండ్ల పురోగతికి సంబంధించిన వివరాలను లబ్ధిదారులే స్వయంగా ఫోటోలను అప్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్టు పేర్కొన్నారు. తద్వారా సకాలంలో బిల్లులు పొందే అవకాశం ఉందని చెప్పారు. నిర్ణీత సమయంలో లబ్ధిదారులకు బిల్లులను విడుదల చేసేందుకు యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ వినియోగంపై సమగ్రమైన



అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు సంబంధించిన వివరాలు, ఇంతవరకు చేసిన చెల్లింపుల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆ విషయాలను ఎప్పుడైనా, ఎక్కడైనా తెలుసుకునే విధంగా యూనివర్సల్ సెర్చ్ అవకాశాన్ని కల్పించడంతో మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఇంటి నిర్మాణపు పనులు బిల్లుల దశకు వచ్చిన 15 రోజుల్లో నగదు లబ్దిదారుల ఖాతాల్లో జమ అవుతాయని పేర్కొన్నారు.

## కరాటే లో ఐదవ డిగ్రీ(గో డాన్)సాధించిన మాతంగి.ప్రవీణ్


సెప్టెంబర్8(ప్రభాత వార్త)

కాజీపేట్ మండల్కియో జపాన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఇండియా వారు హైదరాబాద్ లో నిర్వహించిన సీనియర్స్ కరాటే బెల్ట్ టెస్ట్ ప్రోగ్రాంలో కాజీపేట మండలంలోని టేకులగూడెం గ్రామానికి చెందిన మాతంగి.ప్రవీణ్,కియో జపాన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఇండియా అఫిలేషన్,బ్లాక్ బెల్ట్,ఐదవ డాన్,మొహమ్మద్.జాంగిర్,ఐ రామ్మోహన్ రెడ్డి,చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందుకున్నారు.ఐదవ డిగ్రీ(గో డాన్)పదిహేడు సంవత్సరాల శ్రద్ధాపూర్వక శిక్షణ తర్వాత (విద్యార్థిగా 3 సంవత్సరాలు, బ్లాక్ బెల్ట్‌గా 14 సంవత్సరాలు)5వ డిగ్రీ అనేది చివరకు "మాస్టర్" బిరుదును సంపాదించే స్థాయి.5వ డిగ్రీ బ్లాక్ బెల్ట్ అంటే!!సంవత్సరాల శిక్షణ,బోధన ద్వారా యుద్ధ కళలలో "పాండిత్యం" సంపాదించిన వ్యక్తి,అని అంటారు. మీరు సాధించిన గొప్ప సాంకేతిక పురోగతికి,షోటోకాన్ కరాటేడో కళలో మీ సుదీర్ఘమైన,శ్రద్ధగల అధ్యయనం ఫలితంగా ప్రదర్శించబడిన అద్భుతమైన వ్యక్తిత్వానికి గుర్తింపుగా హన్మకొండ జిల్లాగా నియమితులైనట్లు ఇందుమూలంగా ధృవీకరించబడింది. ఈ అనుబంధం,ఇంటర్నేషనల్ షోటోకాన్ ర్యోబురాన్ కరాటే అసోసియేషన్ డబ్ల్యూ.ఎల్.క్యు,జపాన్ సభ్యుడు కరాటే ఇండియా ఆర్గనైజేషన్ కే.ఐ.ఓ కు అనుబంధంగా ఉంది,డిప్లొమా మాతంగి.ప్రవీణ్ ,తెలంగాణ రిజిస్ట్రేషన్ నంబర్ : 1470/25 డాన్ కు బ్లాక్ బెల్ట్5వగోర్యాంక్ లభించింది.కియో జపాన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఇండియా,కరాటే కళలో సాధించిన గొప్ప పురోగతికి గుర్తింపుగా క్యోషి,ఎండి.జహంగీర్వ్యవస్థాపకుడు !! సాంకేతిక దర్శకుడు కే.జే.ఎస్.కే.ఏ.ఈ,7వ డాన్ జపాన్ డిప్లొమా షోటోకాన్ !! డబ్ల్యూ కె ఎఫ్,ఆసియా జడ్జ్ ఏ.కె.ఎఫ్ఆర్.సి,సభ్యుడు ఎస్.ఐ.కే.ఎఫ్,ఆర్సిచైర్మన్ టీఎస్.కే.డి.ఎ,ఎగ్జామినర్ మహమ్మద్.జాంగిర్ వివరించారు.ఈ కార్యక్రమంలో తదితర మాస్టర్స్ పాల్గొని అభినందించారు

## లార్డ్ వృద్ధాశ్రమం కి 20 కుర్చీలు అందజేసిన ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్

సెప్టెంబర్ 8, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్

:హన్మకొండ, భీమారం "లార్డు వృద్ధాశ్రమం" లోని వృద్ధులకు టీజిఎస్ ఆర్టిసి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్(2409/90), వరంగల్ రీజియన్" తరఫున 20 కుర్చీల అందజేయడం జరిగింది.



వృద్ధుల అవసరాలను ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్మికులు వృద్ధులకు 20 కుర్చీలు అందజేశారు. పై కార్యక్రమానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ ప్రెసిడెంట్ గూడెల్లి దేవేందర్ , రీజియన్ సెక్రటరీ కొత్త నాగయ్య, మరియు రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ లకావత్ పాల్గొన్నారు. ఇందుకు చేయుతనందించిన దాతలందరికీ రీజియన్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.